www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
15.03.2024
సంపుటి:2 సంచిక:152

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక




# కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం

- సుఖ్‌భీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌కు చాన్స్
- ప్రధాని నేతృత్వంలో కమిటీ భేటీ
- ఇద్దరిని కమిషనర్లుగా నియమిస్తూ నిర్ణయం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా సుఖ్‌భీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. హైపవర్డ్ కమిటీ ఈ ఇద్దరినీ కమిషనర్లుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్‌కి చెందిన సుఖ్‌భీర్ సింగ్ సంధుని ఎంపిక చేసినట్టు అధిర్ రంజన్ చౌదరి వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అరుణ్ గోయల్, అనూప్ చంద్ర పాండే రాజీనామాతో కమిషనర్ల పోస్ట్‌లు ఖాళీ అయ్యాయి. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషనర్ల నియామకానికి కేంద్రం ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని నియమించింది. ఈ ప్యానెల్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత అధిర్ రంజన్ చౌధురి కూడా ఉన్నారు. ఆయనే అధికారికంగా ఈ కమిషనర్ల పేర్లని ప్రకటించారు. "కేరళకి చెందిన జ్ఞానేశ్ కుమార్, పంజాబ్‌కి చెందిన సుఖ్‌భీర్ సింగ్ సంధుని ఎన్నికల కమిషనర్లుగా నియమించాం" వెల్లడించారు. నిజానికి మార్చి 15వ తేదీన సాయంత్రం 6 గంటలకు సెలెక్షన్ కమిటీ సమావేశమవ్వాల్సి ఉంది. కానీ...ఈ భేటీని రీషెడ్యూల్ చేశారు. గురువారం (మార్చి 14) ప్రధాని

..మిగతా 2 లో



# బీజేపీ కి బిగ్ షాక్!

- జితేందర్ రెడ్డి ఇంటికి సీఎం రేవంత్
- కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి
- రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- తెలంగాణ కమలం పార్టీకి కాంగ్రెస్ ఝలక్
- రేపో మాపు బీజేపీ కి జితేందర్‌రెడ్డి గుడ్‌బై!
- త్వరలో 'హస్తం' గూటికి చేరేందుకు ప్లాన్

“ పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటన్నాయి. బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న ఏపీ జితేందర్ రెడ్డి ఇంటికి గురువారం సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. కమలం పార్టీ టికెట్ కేటాయింపులో భంగపడ్డ జితేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రావాలని రేవంత్ ఆహ్వానించినట్లు తెలిసింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి స్వయంగా జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లిన సీఎం.. ఆయనతో రాజకీయ అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని తగిన గౌరవం ఇస్తామని జితేందర్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. అయితే త్వరలోనే తన నిర్ణయం చెబుతానని జితేందర్ రెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. ఒకవేళ జితేందర్ రెడ్డి పార్టీ మారితే పార్లమెంట్ ఎన్నికల ముందు కమలం పార్టీకి ఎదురుదెబ్బే అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

2014లో టీఆర్ఎస్ పార్టీ నుంచి మహబూబ్‌నగర్ స్థానం నుంచి ఎంపీగా గెలిచిన జితేందర్ రెడ్డి ఆ తర్వాత 2019 ఎన్నికలకు ముందు బీజేపీలో చేరారు. అప్పటి నుంచే బీజేపీలో కొనసాగుతున్న ఆయన 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందే పార్టీని వీడుతారని ప్రచారం జరిగింది. అయితే ఆయన బీజేపీలోనే కొనసాగటంతో పాటు మహబూబ్‌నగర్ బీజేపీ ఎమ్మెల్యే టికెట్‌ను తన కుమారుడు మిథున్ రెడ్డికి ఇప్పించుకున్నారు. అయితే మిథున్ రెడ్డి ఓటమి పాలయ్యారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్

..మిగతా 2 లో



## శిల్పారామం నైట్ బజార్ స్టాళ్లు.. ఎస్‌హెచ్‌జీలకు కేటాయింపు

- పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి
- స్టాళ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి
- మహిళలకు ఎక్కువగా సీట్లు కేటాయిస్తూ జీవో
- అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపు

..మిగతా 2 లో



# రైతులకు కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు

- ఎంఎస్ పీకి చట్ట బద్ధత
- రైతుల రుణమాఫీకి శాశ్వత రుణమాఫీ కమిషన్
- రైతు బీమా పథకం.. పంట ఎగుమతి విధానం
- ప్రకటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ రైతులపై హామీల వర్షం కురిపిస్తోంది. కిసాన్ న్యాయ్ హామీ కింద రైతులకు ఐదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం (మార్చి 14) Xలో ప్రకటించారు. తమ డిమాండ్లను ఆమోదించాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న రైతుల ఆందోళన క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఈ హామీలను ప్రకటించింది. స్వామినాథన్ కమిటీ సిపారసుల ప్రకారం MSP కి చట్టపరమైన హామీ, రైతుల రుణమాఫీకి శాశ్వత వ్యవసాయ రుణమాఫీ కమిషన్, రైతు బీమా పథకం, పంటఎగుమతి విధానం, వ్యవసాయ వస్తువులపై జీఎస్టీ తొలగించడం వంటి హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు.

**రైతులకు కాంగ్రెస్ ఐదు గ్యారంటీలు**

స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం MSP కి చట్టపరమైన హోదా

రైతుల రుణాలను మాఫీ చేసేందుకు రుణమాఫీ మొత్తాన్ని నిర్ణయించేందుకు శాశ్వత వ్యవసాయ రుణ మాఫీ కమిషన్ రూపకల్పన

బీమా పథకాన్ని

..మిగతా 2 లో

# కాంగ్రెస్ లోకి మల్లారెడ్డి!

- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో భేటీ
- వెంట అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ప్రియాంక గాంధీ అపాయింట్ మెంట్ కోరినట్లు సమాచారం



**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై నమ్మకంతో తెలంగాణ ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి.. ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇదిలా ఉంటే.. మూడు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలే కాదు.. కొంతమంది నాయకులకు కూడా మంచి నమ్మకం ఏర్పడినట్టు

..మిగతా 2 లో



# 317, 46 జీవోలను రద్దు చేయండి

- మంత్రి వర్గ ఉపసంఘానికి ఉద్యోగ సంఘాల విన్నపం
- స్థానికత, జోన్ల వారీగా బదిలీలు చేపట్టాలని విన్నపం
- సీఎంకు రిపోర్టు ఇస్తామన్న మంత్రివర్గ ఉపసంఘం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సంబంధించిన జీవో 317 , జీవో 46 లపై ఏర్పాటు చేసిన మంత్రి వర్గ ఉపసంఘం గురువారం సచివాలయంలో వివిధ సంఘాలతో సమావేశం అయ్యింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి దామోదర రాజ నరసింహ అధ్యక్షతన , మంత్రి వర్గ సభ్యులు, మంత్రి శ్రీధర్ బాబు, కమిటీ అధికారులు అయిన పీఆర్సీ చైర్మన్ శివ శంకర్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, సెక్రటేరియట్ సర్వీసెస్ కార్యదర్శి నిర్మల, విద్యా శాఖ డైరెక్టర్ శ్రీదేవ సేన, న్యాయ శాఖ కార్యదర్శి తిరుపతి, ప్రొఫెసర్ కోదండరామ్ వివిధ శాఖల ఉన్నతాధికారులు కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆ జీవో లకు సంబంధించి అన్ని ఉద్యోగ సంఘాల నుంచి విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన ఆ జీవోలను రద్దు చేయాలని మంత్రి వర్గ ఉప సంఘానికి విజ్ఞప్తి చేశాయి. ఉద్యోగుల స్థానికత ఆధారంగా, జోన్ల వారీగా బదిలీలు చేపట్టాలని ఉద్యోగ సంఘాలు విన్నవించాయి. మంత్రులు సుదీర్ఘంగా ఆయా ఉద్యోగ సంఘాలు సమర్పించిన విజ్ఞాపనలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఉద్యోగ సంఘాల విజ్ఞప్తుల మేరకు కమిటీ పరిశీలించి, అధ్యయనం చేసి తగు నివేదికలను సిద్ధం చేసి ముఖ్యమంత్రికి సమర్పిస్తామని తెలిపారు. సానుకూల పరిష్కారానికి, ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో టీజీవో, టీఎన్జీవో, ట్రెసా, పీఆర్టీయూ, ఎస్టీఎఫ్, గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్, వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నాయి.



# 'గుట్ట' గుడిలో కొత్త పీటలు

- వీఐపీల వేదాశీర్వచనం కోసం 10 పీటలు కొనుగోలు
- అన్ని ఒకేలా సమాంతరంగా ఉండేలా జాగ్రత్తలు
- డిప్యూటీ సీఎం 'భట్టి' ఎపిసోడ్‌తో కదిలిన ఆఫీసర్లు
- ఒకేసారి 15 మంది దంపతులు పూజలు చేసేలా ఏర్పాట్లు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మరో తిరుమలగా వెలుగొందుతున్న యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనారసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను దేశస్థానం ఘనంగా నిర్వహిస్తోంది . క్షేత్రాభివృద్ధిలో భాగంగా ఆలయ ఉద్ఘాటన జరిగిన తర్వాత రెండోసారి జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఇందులో భాగంగా ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరి గుట్ట ఆలయానికి విచ్చేసి పట్టువస్త్రాలు సమర్పించారు. అయితే ఈ సందర్భంగా వేదా ఆశీర్వచనం సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను చిన్న పీటపై కూర్చోబెట్టారనే ఘటన విమర్శలకు దారితీసింది. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదాద్రి దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. మార్చి 11వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, మంత్రులు యాదగిరి గుట్ట ఆలయాన్ని సందర్శించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు వేదా ఆశీర్వచనం ఇచ్చే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటి రెడ్డిలు ఎత్తుగా ఉన్న పీటలపై కూర్చోవడం, పక్కనే ఎత్తు తక్కువగా ఉన్న పీటలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ కూర్చున్నారు. యాదాద్రీశుడి సాక్షిగా దళితుడైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ అవమానించారని ప్రతిపక్షాలు విమర్శలు, ట్రోల్స్ చేశాయి. దీంతో ఈ వివాదానికి సంబంధించి తాము ఎవరిని అవమానించలేదని, ఎవరికీ ఎలాంటి లోటుపాట్లు జరగలేదని ఆలయ అధికారులు సైతం వివరణ ఇచ్చారు. అయినా రాజకీయ విమర్శలు కొనసాగాయి. ఈ విమర్శలకు ఫుల్ స్టాప్ పెట్టే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్వయంగా స్పందించారు. తాను ఎవరికీ తలవంచే వాడిని కాదని, తాను కావాలనే చిన్న స్టూల్ మీద కూర్చున్నానని తేల్చి చెప్పారు. దైవ సన్నిధిలో రాజకీయాలకు తావులేదన్నారు.

పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాదగిరిగుట్ట దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. యాదాద్రి లక్ష్మీనారసింహా స్వామి దర్శనం కోసం వచ్చే వీఐపీలను పీటలపై కూర్చోబెట్టి వేద ఆశీర్వచనం ఇవ్వడం ఆనవాయితీ. ప్రస్తుతం ఆలయంలో ఉన్న పీటలన్నింటినీ ఒకే సైజులో సమాంతరంగా లేకపోవడంతో సమస్యలకు దారితీస్తోంది. దీంతో వీఐపీలను ఆశీర్వదించే సమయంలో కూర్చోబెట్టేందుకు 10 కొత్త పీటలను అధికారులు కొనుగోలు చేశారు. ఈ పీటలన్నీ సమాంతరంగా ఒకే ఎత్తులో ఉండేలా చూసి మరీ కొనుగోలు చేశారు. కొత్తవి 10, పాతవి నాలుగు పీటలతో కలిపి ఒకేసారి 14 మంది వీఐపీలకు వేదా ఆశీర్వచనం చేసేలా దేవస్థాన అధికారులు చర్యలు చేపట్టారు.

# టీచర్ నిరుద్యోగులకు గుడ్ న్యూస్

- తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల
- మార్చి 27 నుంచి ఏప్రిల్10 వరకు దరఖాస్తులు
- మే 20 నుంచి జూన్ 3 వరకు పరీక్షలు

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 10 వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరించనున్నారు. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు జరుగనున్నాయి. గురువారం సాయంత్రం టెట్ నిర్వహణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. నిమిషాల వ్యవధిలోనే నోటిఫికేషన్ రిలీజైంది. డీఎస్సీ కంటే ముందే టెట్ నిర్వహించేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో టెట్ పరీక్ష నిర్వహణ కోసం ఉపాధ్యాయ అభ్యర్థులు డిమాండ్ చేశారు. గతంలో పరీక్ష రాసి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులే కాకుండా ప్రస్తుతం డీఈడీ, బీఈడీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా టెట్ నిర్వహించాలని గట్టిగా కోరుతున్నారు. మెగా డీఎస్సీ కూడా రాసే అవకాశం లభిస్తుందని చెబుతున్నారు. ఇన్ని పోస్టులతో నోటిఫికేషన్ రావటానికి చాలా సమయం

..మిగతా 2 లో

# రేషన్ కార్డు లేకున్నా ప్రభుత్వ పథకాలు

- ప్రజలు ఎవరూ కంగారు పడొద్దు
- ఇరిగేషన్‌మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం
- గత కేసీఆర్‌ప్రభుత్వ తప్పులను క్షమించం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రేషన్ కార్డులు లేకున్నా ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ప్రజలు కంగారు పడవద్దని ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలోని సీతారామస్వామి గుట్ట సమీపంలో రూ. 74.80 కోట్లతో 2,160 సింగిల్ బెడ్ రూం ప్లాట్ల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసి పైలాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ప్రతీ నియోజకవర్గంలో ప్రతీ ఏడాది 3,500 ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు. హుజూర్ నగర్‌లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**33 కోట్ల తో లిఫ్ట్ ఇరిగేషన్ శంకుస్థాపన.**

పాలక వీడు మండలం కేంద్ర లోని , బెట్టె తండ గ్రామం లో గిరిజన రైతులకు ఉపయోగ పడే విధంగా రూ.33కోట్ల తో 2వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు అందించే కొత్త లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్

..మిగతా 2 లో

# టీచర్ నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి**

పడుతుందని ఫలితంగా తమకు ఇప్పుడే టెట్ రాసే ఛాన్స్ ఇస్తే ఉపాధ్యాయ పోస్టులకు పోటీ పడతామని అంటున్నారు. ఇదే విషయంపై ప్రభుత్వంలోని మంత్రులతో పాటు అధికారులకు కూడా వినతిపత్రాలను ఇచ్చారు. టెట్ పరీక్షలను నిర్వహించాలనే డిమాండ్ తో ఇటీవలే అభ్యర్థులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. టెట్ నిర్వహించిన తర్వాతే డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్ కోసం అభ్యర్థుల నుంచి డిమాండ్ పెద్ద ఎత్తున రావటంతో ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగనే టెట్ పరీక్ష నిర్వహణకు విద్యాశాఖకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలైంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ.. టెట్ నిర్వహణకు తెలంగాణ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. డీఎస్సీ కంటే ముందే నిర్వహించుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చిందని పేర్కొన్నారు. దీంతో 3 లక్షల మంది నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులపక్షాన ఉంటుంది అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ప్రజల, నిరుద్యోగుల ఆలోచనలను కాంగ్రెస్ ప్రభుత్వం వింటుంది అని మరోసారి రుజువైంది.. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ డీఎస్సీ పరీక్ష తేదీలు ఖరారు

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ పరీక్షకు తేదీలు ఖరారయ్యాయి. డీఎస్సీ పరీక్ష తేదీలను విద్యాశాఖ ప్రకటించింది. జులై 17 నుంచి 31 వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి 29న సీఎం రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ ఉద్యోగాలకు ఏప్రిల్ 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ కొనసాగనుంది. మొత్తం ఉద్యోగాల్లో 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా.. 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 220 స్కూల్ అసిస్టెంట్, 796 ఎస్జీటీ పోస్టులు చొప్పున భర్తీ చేయనున్నారు.

# రేషన్ కార్డు లేకున్నా ప్రభుత్వ పథకాలు

**మొదటిపేజీ తరువాయి**

రూ.33కోట్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు, బత్తుల లక్ష్మా రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మోతీలాల్, జితేందర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నీళ్లున్నా వాడుకోలేని పరిస్థితి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అందరం కలసి బయటికి తెచ్చేలా కృషి చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరంలో చేసినా తప్పుడు విధానాలతో ప్రస్తుతం నీళ్లున్నా వాడుకోలేక పోతున్నామని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వ తప్పులను ఉపేక్షించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. భద్రాద్రి, యాదాద్రి పేరుతో దోచుకోవడానికి ప్రచారంలో బాగా వాడుకున్నారని మండిపడ్డారు. ధరణిలో ఎలా ల్యాండ్ మాయ చేశారో త్వరలో ప్రజల ముందుకు తీసుకొస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.





# మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి

- **ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సక్కు**
- **ఇప్పటివరకు 11 స్థానాలు ఖరారు చేసిన బీఆర్ఎస్**
- **కేసీఆర్ మీటింగ్ కు ఇంద్రకరణ్ రెడ్డి డుమ్మా**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మరో రెండు లోక్‌సభ స్థానాలకు బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థిగా ఆత్రం సక్కును ప్రకటించగా.. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానానికి రాగిడి లక్ష్మారెడ్డి పేరును ఫైనల్ చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వీరిద్దరి పేర్లను అధికారికంగా నేడు వెల్లడించింది బీఆర్ఎస్. దీంతో పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి వరకు బీఆర్ఎస్ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

కాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ నేడు భేటీ అయ్యారు.. నందినగర్‌లోని తన నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రానున్న లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయడంపై చర్చించారు. ఈఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, మాజీ మంత్రులు వేణుగోపాల చారి, జోగు రామన్న తదితరులు పాల్గొన్నారు. అయితే కేసీఆర్ సమావేశానికి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ భేటీలోనే రెండు పార్లమెంట్ స్థానాల అభ్యర్థి ఎంపిక విషయంపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక గత లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన నగేష్ ఇటీవలే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ నుంచి సిట్టింగ్ ఎంపీ అయిన సోయం బాపురావును కాదని కాషాయ పార్టీ నగేష్‌కు టికెట్ కూడా కేటాయించింది. ఈ నేపథ్యంలో ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు లోక్ సభ టికెట్ కేటాయిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చింది.

# గ్రామాలకు పైసలు ఇస్తోంది మోడీనే..

- **400 సీట్లతో పవర్ లోకి వస్తాం**
- **పైసలు కేంద్ర ఇస్తే.. ఓట్లు కాంగ్రెస్ కు వేస్తారా?**
- **బీజేపీ ఎంపీ బండి సంజయ్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



కేంద్రంలో అధికారంలోకి వస్తే 50 శాతం ఉద్యోగాలు మహిళలకే కేటాస్తామని కాంగ్రెస్ లీడర్ రాహుల్గాంధీ ప్రకటించడంపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ స్పందించారు. కాంగ్రెస్పార్టీలోని పదవుల్లో సగం మహిళలకిచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇవాళ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ప్రజహిత సంగ్రామ యాత్ర కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు వచ్చే నిధులన్నీ కేంద్రం నుంచి వచ్చినవే నన్నా రు. రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలన్నీ పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. ఇచ్చిన 6 గ్యారంటీల హామీలకే దిక్కులేదన్నారు. వెంటనే మహిళల ఖాతాల్లో రూ. 2,500 వేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు పైసలు ఇచ్చింది మోదీ అని, కానీ మొన్న ఓట్లు మాత్రం కాంగ్రెసోళ్లకు వేశారని అన్నారు. మిడ్ మానేర్ మొదటి వరద కాలువలోనే నీళ్లకు దిక్కు లేదని, కానీ రెండో కాలువ తవ్వుతాడట అని సీఎంను ఎద్దేవా చేశారు. యాత్ర పూర్తయిన వెంటనే నీళ్లకోసం కొట్లాడుతూ అని ఆయన ప్రకటించారు. కేంద్రంలో మోడీ వస్తాడని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులే అంటున్నారని చెప్పారు. రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానలను గెలిపించి 400 సీట్లతో మూడోసారి కేంద్రంలో బీజేపీని అధికారంలోకి తేవాలన్నారు.

# గ్రూప్ 1 పరీక్ష దరఖాస్తుల గడువు పొడిగింపు

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

గ్రూప్ 1 ఉద్యోగ నియామక పరీక్షకు దరఖాస్తుల గడువును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పొడిగించింది. అభ్యర్థులకు మరో రెండు రోజులపాటు అవకాశం కల్పించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి గత నెల 19న నోటిఫికేషన్ విడుదలైంది. ఫిబ్రవరి 23 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తోంది. బుధవారం వరకు 2.7 లక్షలకు పైగా దరఖాస్తులు అందినట్టు టీఎస్‌పీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం 5గంటలకు గడువు ముగియడంతో.. మరో రెండ్రోజుల పాటు పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో ఇంకా దరఖాస్తు చేసుకోని వారు ఆన్‌లైన్ https://www.tspsc.gov.in/ ద్వారా అప్లై చేసుకోవచ్చు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను జూన్ 9న, మెయిన్స్ అక్టోబర్ 21నుంచి నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

# శిల్పారామం నైట్ బజార్ స్టాళ్లు..

- **ఎస్‌హెచ్‌జీలకు కేటాయింపు**
- **పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి**
- **స్టాళ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి**
- **మహిళలకు ఎక్కువగా సీట్లు కేటాయిస్తూ జీవో**
- **అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపు**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

మాదాపూర్ శిల్పారామం వద్ద నైట్ బజార్‌లోని స్టాళ్లను స్వయం సహాయక సంఘాలకు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సుమారు ఏడేండ్లుగా నిరుపయోగంగా ఉన్న స్టాళ్లను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ సభ్యుల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు స్టాళ్లను రైతుబజార్ తరహాలో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్టాళ్లను పూర్తిగా మహిళలకే కేటాయిస్తూ వీలైనంత త్వరగా జీవోలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని.. అవసరమైతే మణిపూర్‌లో మహిళల మార్కెట్‌ను అధ్యయనం చేయాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

**రూ.10 లక్షల ప్రమాద బీమా**

స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.10 లక్షల ప్రమాద బీమా కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య



ద్వారా బీమా అమలు కానుంది. ప్రముఖ బీమా సంస్థ ద్వారా తక్కువ ప్రీమియంతో అమలు చేయాలని స్త్రీనిధి ఫెడరేషన్‌కు ప్రభుత్వం సూచించింది. విధివిధానాలను వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది. అలాగే ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణబీమాను కల్పిస్తూ మరో జీవో జారీ చేసింది. రూ.2 లక్షల వరకు రుణాలకు రిస్క్ కవరేజ్ ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. రుణబీమా కూడా స్త్రీనిధి ఫెడరేషన్ ద్వారా అమలు కానుంది.

# బీజేపీ కి బిగ్ షాక్!

**మొదటిపేజీ తరువాయి**

సీటు తనకు మరోసారి ఇవ్వాలని జితేందర్ రెడ్డి పట్టుబడ్డారు.అయితే బీజేపీ హైకమాండ్‌మాత్రం డీకే అరుణకు టికెట్ కేటాయించింది. దీంతో జితేందర్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఆయన పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అందులో భాగంగానే సీఎం రేవంత్ గురువారం జితేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించగా.. ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రేపో మాపో ఆయన బీజేపీకి గుడ్‌బై చెప్పి హస్తం గూటికి చేరుతారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# రైతులకు కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు

**మొదటిపేజీ తరువాయి**

మార్చడం ద్వారా పంట నష్టం జరిగితే 30 రోజులలోపు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయ్యేలా హామి

రైతుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని కొత్త దిగుమతి , ఎగుమతి విధానాన్ని రూపొందించడం

వ్యవసాయ వస్తువుల నుంచి జీఎస్టీని తొలగించడం ద్వారా రైతులను జీఎస్టీ రహితంగా చేస్తామని హామి

"దేశంలోని అన్నదాతలందరి సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ఐదు హామీలను మీ ముందుకు తీసుకొచ్చింది. తమ చెమటతో దేశ నేలకు నీరందించే రైతుల జీవితాలను సంతోషం, ఆనందంగా మార్చడమే కాంగ్రెస్ లక్ష్యమని ఈ ఐదు చారిత్రక నిర్ణయాలు ఆ దిశగా అడుగులు వేస్తున్నామని " రాహుల గాంధీ X లో తెలిపారు.

# కాంగ్రెస్ లోకి మల్లారెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

తెలుస్తుంది. ఈ క్రమంలోనే మాజీ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో మాల్లారెడ్డి, ఆయన అల్లుడు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఓ హూటల్ లో భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రేపు ప్రియాంక గాంధీని కలిసేందుకు మల్లారెడ్డి కుటుంబ సభ్యులు అపాయింట్ మెంట్ కోరినట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ పార్టీలో కలకలం**

ఇటీవల ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టారని మల్లారెడ్డి అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డికి చెందిన కాలేజీ భవనాలు అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కార్మిక శాఖ మంత్రిగా మల్లారెడ్డి తనదైన దూకుడు ప్రదర్శించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలయ్యింది. కానీ మల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. మల్లారెడ్డి అధికార పార్టీ కాంగ్రెస్ లో చేరబోతున్నట్లుగా ప్రచారం జరిగింది. అదంతా తప్పుడు ప్రచారం అని.. తాను కాంగ్రెస్ లో చేరడం లేదని.. బీఆర్ఎస్ లోనే తుది వరకుకొనసాగుతా అంటూ స్పష్టం చేశారు. ఇంతలోనే పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకేశివకుమార్ తో మల్లారెడ్డి, ఆయన అల్లుడు భేటీ కావడంతో బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేగుతుంది. మరి ప్రియాంక గాంధీ సమక్షంలో మల్లారెడ్డి, కుమారుడు, అల్లుడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నట్లు సోషల్ మీడియాలో తెగ వార్తలు వస్తున్నాయి.

# వ్యవసాయానికి ఫస్ట్ ప్రియారిటీ

- **లోన్లు ఇవ్వడం బ్యాంకర్ల సామాజిక బాధ్యత**
- **రైతులపై నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శించొద్దు**
- **'ఈము' రైతులకు వన్ టైం సెటిల్మెంట్ చేయండి**
- **'స్వయం' సంఘాల మహిళలకు భారీ లోన్లు ఇవ్వాలి**
- **బ్యాంకర్ల మీటింగ్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
- **ఎస్ఎల్‌బీసీ మీటింగ్‌కు హాజరైన మంత్రి 'తుమ్మల'**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**




రుణాలు ఇవ్వడం బ్యాంకర్లు సామాజిక బాధ్యతగా గుర్తించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రైవేట్ హోటల్లో నిర్వహించిన 'స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ' 40 వ త్రైమాసిక సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఫస్ట్ ప్రియారిటీ ఇస్తోందన్నారు. ప్రభుత్వం ప్రాధన్యతగా తీసుకున్న వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలను ముందుకు తీసుకుపోవడానికి బ్యాంకర్లు కూడా సహకరించాలని కోరారు. గత పాలనలో చాలా మంది రైతులవి ఇర్రెగ్యులర్ అకౌంట్‌స్‌గా మారాయని వారికి ఫ్రెష్‌గా రుణాలు ఇవ్వాలన్నారు. రుణాలు ఇచ్చే విషయంలో రైతుల పట్ల నిర్లక్ష్యం, అసహనం ప్రదర్శిస్తే సాగు పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి రుణ భారం తీరక అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు. రైతుల పట్ల మానవీయ కోణంలో బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయం, హౌసింగ్, విద్యకు ఇచ్చే రుణాలను బ్యాంకర్లు ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వ్యాపారంలో విఫలమైన ఈము రైతులకు రుణాల చెల్లింపుల విషయంలో బ్యాంకర్లు వన్ టైం సెటిల్మెంట్ చేయాలని కోరారు. రైతులు, నిరుద్యోగులకు రుణాల ఇచ్చే విషయంలో బ్యాంకర్లు ఆస్తులను తప్పనిసరిగా తాకట్టు పెట్టుకోవడం సరైంది కాదన్నారు. స్వయం ఉపాధి కోసం యువతకు రుణాలు ఇవ్వాలని కోరారు.

రాష్ట్రంలో స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళ సభ్యులను కోటీశ్వరులుగా చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా బ్యాంకర్లు స్వయం సహాయక సంఘాలకు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. రానున్న ఐదేండ్లలో డ్వాక్రా సంఘాల మహిళలకు లక్ష కోట్ల రూపాయలను వడ్డీ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇప్పించబోతున్న కార్యక్రమానికి సహకరించాలని కోరారు. మహిళలకు ఇచ్చే వడ్డీ లేని రుణాల డబ్బులను బ్యాంకర్లకు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఆంధ్ర బ్యాంకు డైరెక్టర్ గా తాను ఉన్న సమయంలో విద్య రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు ప్రారంభం అయ్యాయని, 20 ఏండ్లు అవుతున్న ఆ రుణాల జారీలో ప్రగతి కనిపించడం లేదన్నారు. దివంగత ప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చేసి సంపదను కింది వర్గాలకు తీసుకెళ్లిందన్నారు. సంపద సృష్టికర్తలకు బ్యాంకర్లు తోడ్పాటు అవ్వడం వల్ల తెలంగాణ ధనిక రాష్ట్రంలో సృష్టించే సంపద ప్రజలకు పంచవచ్చని వివరించారు. పెట్టుబడులకు హైదరాబాద్ అనువైన ప్రాంతమన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, ఆవుటర్ రింగ్ రోడ్డు మధ్యన ప్రభుత్వం క్లస్టర్లను ఏర్పాటు చోయబోతున్నదని తెలిపారు. వీటి మధ్యన పరిశ్రమల స్థాపన పెద్ద ఎత్తున ఉండబోతుందన్నారు.

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల్లో ప్రజలకు ప్రాధాన్యం ఉన్న పథకాలను గుర్తించి వాటిని ముందుకు తీసుకెళ్లడానికి బ్యాంకర్లు సహకరించాలన్నారు. రుణాలు ఇచ్చే విషయంలో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేశ సంపద రైతులని, దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధానం వ్యవసాయమన్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకం

**మొదటిపేజీ తరువాయి**

నేతృత్వంలో సమావేశం జరిగింది. కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ ఐదుగురి పేర్లని ప్రతిపాదించింది. వీళ్లలో ఇద్దరి పేర్లని సెలెక్షన్ కమిటీ ఎంపిక చేసింది. మరి కొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకుచీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌కి ఈ ఇద్దరు కమిషనర్లు పూర్తి స్థాయిలో సహకరించనున్నారు. అయితే...ఈ ప్రకటన చేసిన తరవాత అధిర్ రంజన్ చౌధురి మోదీ సర్కార్‌పై మండి పడ్డారు. సెలెక్షన్ కమిటీ నుంచి చీఫ్ జస్టిస్‌ని తొలగించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆయన స్థానంలో కేంద్రమంత్రిని తీసుకోవడంపై విమర్శలు గుప్పించారు. సెలక్షన్ కమిటీ సీజేఐ ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. కమిటీలో ఎక్కువగా అధికార పార్టీకి చెందిన వాళ్లే ఉన్నారని, వాళ్లు అనుకున్నదే చెల్లుతుందని అన్నారు. సుఖ్‌బీర్ సింగ్ సంధు గతంలో ఉత్తరాఖండ్ చీఫ్‌సెక్రటరీగా పని చేశారు. ఎన్‌హెచ్‌ఏఐకి ఛైర్మన్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. జ్ఞానేశ్ కుమార్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీగా పని చేశారు. "ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం మా పార్టీ తరపున 212 పేర్లను ప్రతిపాదించాం. ఈ లిస్ట్‌ని షార్ట్‌లిస్ట్ చేయాలని అడిగారు. కానీ ఆ అవకాశం ఇవ్వనేలేదు. నిన్న రాత్రికి ఢిల్లీకి వచ్చాను. ఇవాళ మధ్యాహ్నం మీటింగ్ పెట్టారు. ఒక్కరోజులో అంత మంది పేర్లని పరిశీలించి ఎలా ఎంపిక చేయగలను. మీటింగ్‌కి సరిగ్గా పది నిముషాల ముందు ఆరుగురు పేర్లని ఇచ్చారు. అందులో ఇద్దరిని ఎంపిక చేయమన్నారు. అది ఎలా కుదురుతుంది" అని సీనియర్ నేత అధిర్ రంజన్ చౌధురి పేర్కొన్నారు.



# యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు**
- **'మునుగోడు' యాదవ సంఘం ప్రెసిడెంట్ బట్టు జగన్ యాదవ్**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవ, కురుమ సమాజం కోసం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది తమ వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని మునుగోడు నియోజకవర్గ యాదవ సంఘం ప్రెసిడెంట్ బట్టు జగన్ యాదవ్ అన్నారు. ఇది యాదవ, కురుమ సమాజంలోని పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్‌కోసం ఎన్నో ఏండ్లుగా యాదవుల పోరాటాలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వాలు యాదవ కురుమలకు గొర్రెలు ఇస్తామని డీడీలు కట్టించుకుని మోసం చేసిందని జగన్ యాదవ్ మండిపడ్డారు. ఎంతోమంది యాదవ బిడ్డలను చదువులకు దూరం చేసి తీరం అన్యాయం చేసిన బీఆర్ఎస్‌ప్రభుత్వాన్ని యాదవులు ఎన్నడూ క్షమించరన్నారు. రాష్ట్రంలో 18శాతం ఉన్న యాదవులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. కార్పొరేషన్‌ద్వారా యాదవ కురుమ యువకులు ఒక కులవృత్తికే పరిమితం కాకుండా చదువు, సాంకేతిక , వ్యాపార రంగాలలో ఉన్నతంగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి వర్గానికి తెలంగాణ యాదవ కురుమ సోదరుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.



# కిడ్నీ పరీక్షలకు కామినేనిలో స్పెషల్ ప్యాకేజీ

- **రూ. 5వేల పరీక్షలు రూ.1999కే అందుబాటు**
- **రాఘవేంద్రనగర్‌లో కిడ్నీ ఆరోగ్యంపై అవగాహన**

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కిడ్నీప్యాకేజిని గురువారం ఆవిష్కరించారు. సాధారణంగా అయితే రూ.5,040 విలువ చేసే ఈ ప్యాకేజిని కేవలం రూ.1,999కే అందిస్తున్నారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే ఇది అందుబాటులో ఉంటుంది. ఇందులో ఎలక్ట్రోలైట్స్, సీరం క్రియాటినైన్, కిడ్నీ యూరేటర్ బ్లాడర్ అల్ట్రాసౌండ్ స్కానింగ్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, యూరిన్ ప్రోటీన్/క్రియాటినైన్ రేషియో, కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్, ఆర్‌బీఎస్, నెఫ్రాలజిస్టు కన్సల్టేషన్ ఉంటాయి. ఈ వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ ఎ.సంతోష్‌కుమార్ తెలిపారు. హయత్‌నగర్‌లోని రాఘవేంద్రనగర్ కాలనీలో.. సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన 'కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎలా? ' అనే అంశంపై గురువారం మాట్లాడారు. పెద్దవయసులో వచ్చే కిడ్నీ సమస్యల గురించి వివరించి, వాటిపై అవగాహన కల్పించారు.

# సమాజ సేవకులను సత్కరించడం టీఎన్జీవో ప్రత్యేకత

- **టీఎన్జీవో హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ ఉమర్‌ఖాన్**
- **నెఫ్రాలజీ నిపుణుడు డాక్టర్ మనీషా సాహోకు సన్మానం**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** సమాజ సేవలో ముందుండే వారిని గుర్తించి సత్కరించడం టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా యూనియన్ ప్రత్యేకత అని టీఎన్జీవో హైదరాబాద్‌వైస్‌ప్రెసిడెంట్ ఉమర్‌ఖాన్‌అన్నారు. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా. ముజీబ్‌ఆధ్వర్యంలో గురువారం 'వరల్డ్‌కిడ్నీడే'ను పురస్కరించుకుని ఉస్మానియా హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మనీషా సాహోను ఘనంగా సన్మానించారు. 2024 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఏటా పదిమంది వృత్తి నిపుణులను గుర్తించి సన్మానించుకోవడం టీఎన్జీవో యూనియన్‌హైదరాబాద్ జిల్లా కమిటీ ఆనవాయితీ. అనివార్య కారణాల వల్ల డాక్టర్ మనీషా సాహో ఆ రోజు రాకపోవడం వల్ల గురువారం డాక్టర్ సాహో ను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్‌సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్, అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ త్రివేణి, డాక్టర్ రాకేశ్ సాహో , జిల్లా కార్యవర్గ సభ్యుడు వైధిక్‌శాస్త్ర, ఆసుపత్రి యూనిట్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ రహీం, కార్యదర్శి టీ.లక్ష్మి, సభ్యులకు పి. రాజు, డి.వి.కులకర్ణి, ఎస్.అనూప్ కుమార్, బి శోభ, ఎస్. మధుసూదన్ మహమ్మద్ నజీర్, ఎన్.సురేఖ, ఎమ్ అఖిల తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ అభివృద్దే మా ప్రధాన ధ్యేయంగా పనిచేస్తాం

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.డివిజన్ లోని లింగంపల్లి విలేజ్ లో నూతనంగా చేపట్టి పూర్తి చేసిన అంతర్గత సీసీ రోడ్లను లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, స్థానిక నాయకుల పిలుపు మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లింగంపల్లి విలేజ్ లో పర్యటించి సీసీ రోడ్లను పర్యవేక్షించారు.అనంతరం లింగంపల్లి విలేజ్ ప్రజల సౌకర్యార్థం లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ రవి యాదవ్ సొంత నిధులతో ఏర్పాటుచేసిన బోరింగ్ ను కార్పొరేటర్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లింగంపల్లి విలేజ్ లో 90 శాతం సీసీ రోడ్లు పూర్తయ్యాయని మిగిలిన కొన్నిచోట్ల నూతన రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వేసిన ప్రతి రోడ్డును నాణ్యతాయుతంగా ఉన్నాయా లేదా అని అధికారులను పరిశీలించాలని ఆదేశించారు. లింగంపల్లి విలేజ్ లో మౌలిక వసతులలో భాగంగా అన్ని రంగాలలో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. అనంతరం బస్తీ దవాఖాన లో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు.డాక్టర్ల ను రోగులకు సరైన విధానం లో కావలసిన మందులు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్తీ దవాఖానకు వచ్చిన పేషెంట్లను పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకుని, బస్తీ దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, సీనియర్ నాయకులు రాంచందర్, అశోక్, అజీమ్, సుభాష్, విష్ణు వర్ధన్ రెడ్డి, కే రవి, బుయ్య మల్లేష్ గౌడ్, యాదగిరి, రాజారెడ్డి, రాకేష్ దేవులపల్లి, సాయి, హరీష్, విజయ్, సురేష్, రాజు, రేవంత్, మనోజ్, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడ పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి బాయి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో పాసై పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులకు తొర్రూరు గ్రామానికి చెందిన బీమిడి రుక్కమ్మ, రాజిరెడ్డి పేరున గత 4 సంవత్సరాలుగా వారి మనవడు అభిలాష్ రెడ్డి పాడ్లు ఇతర సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దన్నే రాజు, జగన్ రాజు, నరసింహ,లక్ష్మణ్, గోపాల్ రెడ్డి,రాధా మాధవి, కొండయ్య, మంజుల, చారి, కృష్ణకుమార్, వెంకటేష్, యాదయ్య పాల్గొన్నారు.



## ఘనంగా కారల్ మార్క్స్ వర్ధంతి

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** ఎంసిపిఐ(యు) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మియాపూర్ ఓంకార్ నగర్ లో కార్ల మార్క్స్ 141 వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు కారల్ మార్క్స్ చిత్రపటానికి ఎంసిపిఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి,సహకార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్, పల్లె మురళి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన సహస్రాబ్దిలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రథముడిగా గుర్తించబడ్డ విశ్వ మానవుడు కారల్ మార్క్స్ అన్నారు.ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకు మార్క్సిజం కోణంలో కారణాలను అన్వేషించాలన్నారు.మార్క్సిజం అనే శాస్త్రాన్ని పిడివాదంగా పరిగణించకుండా నిరంతరం మెరుగులు దిద్దుకునే, సైద్ధాంతిక ప్రక్రియగా అర్థం చేసుకోవాలని సూచించారు.ఎందుకంటే 'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడం'పై మార్క్సిజం ఆధారపడి ఉన్నది కనుక మార్క్సిజాన్ని సృజనాత్మకంగా తన కాలమాన పరిస్థితులకు అన్వయించిన లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా 'సామ్రాజ్యవాదం' అని విశ్లేషణాత్మకంగా రుజువు చేశారు కార్ల్ మార్క్స్ అని అన్నారు.భారత దేశంలో మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గతంలోని యుపిఎ2 ప్రభుత్వం కంటే దూకుడుగా కార్పొరేట్లకు, విదేశీ పెట్టుబడికి గులాంగిరి చేసే విధానాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో మనువాదానికి,మతోన్మాదం పేరుతో అధికారంలో రావాలనుకున్న నరేంద్ర మోడీని పరువుత్వాన్ని పడగొట్టాలని, ప్రపంచంలో నిర్లక్ష్యానికి, ఆధిపత్యానికి, దోపిడీకి గురైన వారందరినీ, అభివృద్ధి చెందిన దేశాలలో నివసించే వారితో సహా సమన్వయపరచాలన్నారు.21వ శతాబ్దపు సోషలిజం అనేది అంతర్జా తీయంగా, మరింత మెరుగైన ప్రజాస్వామికంగా, బహుళత్వంగా, విస్తృతంగా జరగాలన్నారు. ఎంసీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు డి రంగస్వామి, డివిజన్ నాయకులు, జి లలిత, బి అరుణ,ఇసాక్,ఓంకార్ నగర్ స్థానికులు ఆంజనేయులు, వీరయ్య,బిక్షపతి,లాలయ్య, పెంటయ్య,శంకర్, లక్ష్మమ్మ, దేవమ్మ,రితేష్,రాజు, సమ్మయ్య,హరికృష్ణ,ఓంకార్ నగర్ ప్రజలు పాల్గొన్నారు.



## చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి సత్తచాటాలి
- కార్యకర్తల సమావేశంలో సునీతారెడ్డి పిలుపు
- చందానగర్, మియపూర్ డివిజన్లలో కార్యకర్తలతో సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి::** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో శేరిలింగంపల్లి సత్తా ఏంటో ఓట్ల ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలు చూపెట్టాలని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీతామహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చందనగర్ డివిజన్ ని వేముకుంటా, మియపూర్ డివిజన్ లోని సత్యలక్మి నగర్ కాలనీల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న కిలాడి లేడి

- టార్గెట్ సాఫ్ట్వేర్ ఇంజినీర్లే
- నీతు భాయ్ అనే లేడి కిలాడి అరెస్ట్.
- గచ్చిబౌలి నానక్ రామ్ గూడ లోని నీతు భాయ్ ఇంట్లో సోదాలు నిర్వహించిన మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు
- ఇంట్లో 20 కేజీల గంజాయితో పాటు 20 లక్షల నగదు ను సీజ్ చేసిన మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు
- ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- గతంలో రెండు సార్లు గంజాయి స్మగ్లింగ్ చేస్తూ పట్టుబడ్డ నీతు భాయ్.





**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఈమె పేరు నీతు.. అమ్మాయి కాదు గంజాయి విక్రయంలో ఆరితేరిన డాన్ లేడీ. సాఫ్ట్ వేర్ ఉద్యోగులే టార్గెట్ గా గంజాయి విక్రమాలు నిర్వహిస్తు లక్షలు సంపాదించుకునేందుకు ప్లాన్ వేసింది. చివరకు పోలీసుల చేతికి చిక్కి కటకటాల పాలైంది. నీతు వ్యవహారం చూసి పోలీసులకే షాక్ తిన్నారు. అయితే.. గంజాయి స్మగ్లింగ్‌పై సైబరాబాద్ ఎస్‌వోటీ టీమ్ ఉక్కుపాదం మోపారు. హైదరాబాద్ నగరశివారులోని నానక్‌రామ్ గూడలో ఎస్ఓటీ దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో గంజాయి లేడీ డాన్‌ను ఎస్‌వోటీ పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు. ఆమె వద్ద నుంచి భారీగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. లేడీ డాన్ నీతుగా గుర్తించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లే టార్గెట్ గా నీతు గంజాయి విక్రయిస్తోందని వెలుగులోకి రావడంతో అధికారులు షాక్ తిన్నారు. ఒక్కరోజుకు సుమారు లక్షల రూపాయల విలువైన గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం. గంజాయి విక్రయాలతో కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందని భావించింది నీతు. పక్కా సమాచారంతో నానక్ రామ్ గూడలోని నీతు ఇంట్లో పోలీసులు దాడులు నిర్వహించగా.. భారీగా గంజాయి, కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ఆమె వద్ద మొత్తం 20 కిలోల గంజాయి, 20 లక్షల రూపాయల నగదు లభించినట్లు తెలుస్తోంది. గంజాయి స్మగ్లింగ్‌పై సైబరాబాద్ పోలీసులు గాలిస్తున్నారు. తాజాగా పలు ప్రాంతాల్లో సోదాలు పూర్తి చేసి పెద్దఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల క్రితం 4.4 కిలోల గంజాయి, ఎల్ఎస్‌డీ పేపర్లు స్వాధీనం చేసుకున్నారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ఎల్ఎస్‌డీ, అత్తాపూర్‌లో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. సైబరాబాద్‌లో భారీగా గంజాయి చాక్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎస్ఓటీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా గంజాయి, గంజాయి చాక్లెట్లు, నిషేధిత సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. జీడిమెట్లలో 1500 గంజాయి చాక్లెట్లు, పటాన్చెరులో 1960 చాక్లెట్లు, నిజాంపేటలో 114 ఈసిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేశారు.



## హెల్ప్ ఏజ్ ఇండియా అధ్వర్యంలో.. కిడ్నీ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

**పటాన్ చెరు,విశాలభారతి :** ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో ఏషియన్ పెయింట్స్, పటాన్ చెరు హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా కిడ్నీ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సోషల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎల్లబోయిన సాంబరాజు మాట్లాడుతూ ప్రధానంగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది హై బీపీ వల్ల, మధుమేహం అదుపులో లేకపోవడం వల్ల కిడ్నీలు చెడిపోయి అవి దీర్ఘకాలిక వ్యాధిగా మారి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. డాక్టర్ల సూచనలు సలహాలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుని, ఇలాంటి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థ డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తే కిడ్నీ వ్యాధులకు గురికాకుండా ఉంటారో తెలియజేశారు. ప్రధానంగా ఇది వేసవికాలం నీరు సరిపడా తీసుకోకపోయినా, మిగతా బీపీ షుగర్ ఇ అదుపులో లేకపోయినా, పొగ, మద్యము లాంటి చెడు అలవాట్ల వల్ల కూడా కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. కాబట్టి నిత్యం వ్యాయామం చేస్తూ సరైన ఆహారం తీసుకొని సరైన జీవనశైలిని పాటిస్తూ, డాక్టర్ల సలహాలు సూచనలతో బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కిడ్నీలు చెడిపోతే దానికి సంబంధించినటువంటి డాక్టర్ల ద్వారా వాళ్ళు సూచించిన విధంగా మందులు వాడుతూ, ఆహార నియమాలు పాటిస్తూ ఆ వ్యాధులు మరింత ముదర కుండా అదుపులో ఉంచుకునేలాగా జీవనశైలిని మార్చుకొవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో బానూరు గ్రామ ప్రజలు సి మాణిక్య రెడ్డి, సద్గుణ, ఆర్ నాగయ్య, ఎం వెంకటయ్య, మురళీధర్ రెడ్డి అనసూయమ్మ, అంజయ్య గౌడ్, మల్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఎండి. ఆయాజుద్దీన్, శ్రీకాంత్ పాటిల్, డాక్టర్ తోట అర్జున్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## రూ.50 లక్షల సొంత నిధులతో ధ్యాన మందిరం

- ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి :** మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన శ్రీ సిద్ధి గణపతి దేవాలయం ఆవరణలో 50 లక్షల రూపాయల సొంత నిధులచే ధ్యాన మందిరాన్ని నిర్మించడం జరిగిందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం శ్రీ సిద్ధి గణపతి దేవాలయంలో నూతనంగా నిర్మించిన ధ్యాన మందిరాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నూతన దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మించి ప్రతి ఒక్కరిలో పరమత సహనాన్ని పెంపొందించామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గ్రామ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..





## 'పోతన భాగవతం అలంకారశిల్పం' గ్రంథావిష్కరణ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** అలంకార శాస్త్రం పై పరిమితంగా పరిశోధనలు జరుగుతున్న ఈ కాలంలో పోతన రాసిన మహా భాగవతంలో అలంకార శిల్పం గురించి పరిశోధన చేయడం ఎంతో విశేషమైన కృషిగా ఆచార్య పిల్లలమర్రి రాములు వ్యాఖ్యానించారు. పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడుగా పనిచేస్తున్న డాక్టర్ గొట్టే శ్రీనివాసరావు తన పరిశోధన గ్రంథం 'పోతన భాగవతం అలంకారశిల్పం' ను గురువారం తెలుగు శాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఆచార్య పిల్లలుమర్రి రాములు ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ మహాకావ్యమైన ఆంధ్ర మహాభాగవతం పై పరిశోధన చేయడమే ఒక విశేషం అయితే దానిలోని అలంకారాలపై సమగ్రంగా అధ్యయనం చేయడం అత్యంత ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఆచార్య పిల్లలమర్రి రాములు దగ్గర ఇప్పటివరకు సుమారు 30 పీహెచ్డీలు 40 ఎంఫిల్ పరిశోధనలు జరిగినప్పటికీ ఇదే తొలి పీహెచ్డీ కావడం ఒక విశేషమని ఆచార్య దార్ల పేర్కొన్నారు. గ్రంథరచయిత డాక్టర్ గొట్టే శ్రీనివాసరావు మాట్లాడుతూ తాను చదువుకొని పరిశోధన చేసిన తెలుగు శాఖలోనే తన పర్యవేక్షకుడి చేతుల మీదగా తన గ్రంథం ఆవిష్కరణ కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం. గోనానాయక్ , ఆచార్య పమ్మి పవన్ కుమార్ ,ఆచార్య డి. విజయలక్ష్మి, ఆచార్య పి.వారిజారాణి, ఆచార్య త్రివేణి వంగరి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.లచ్చయ్య, డా.భగ్గునాయక్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంబీఏ విద్యార్థిని ఆత్మహత్య



**ఎల్బీనగర్ ,విశాలభారతి:** ఉన్నత చదువులు చదివి ఉద్యోగ వేటలో ఉన్న విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సి ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఆలు పాక గ్రామానికి చెందిన సుంకర వెంకట సుబ్బారావు కుమార్తె సుంకర సాహితి (26) ఎంబీఏ పూర్తి చేసింది. ఉద్యోగం చేస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుద్దామని అనుకొని రెండు నెలల క్రితం హైదరాబాదు చేరింది. దిల్ సుఖ్ నగర్ లోని లక్ష్మి ఉమెన్స్ హాస్టల్ లో ఉంటుంది. ఉద్యోగం వెతుక్కునే క్రమంలో బుధవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో తను ఉంటున్న హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగు పొరుగు వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలికి చేరుకున్న పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం అందించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. తండ్రి వెంకట సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## అవగాహనతోనే కిడ్నీ సమస్యలకు చెక్

- డాక్టర్ కమలాకర్.
- రామ్ దేవ్ రావు ఆసుపత్రి లోప్రపంచ కిడ్నీదినోత్సవం.

**విశాల భారతి,కూకట్ పల్లి:** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో కిడ్నీ పనితీరు పై అగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అవగాహన లేమి తోనే కిడ్నీ సమస్యలు తలెత్తుతున్నాయని మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ తెలిపారు. కొద్ది అవగాహనతో వైద్యుల సూచనలతో ఈ సమస్యను అధిగమించవచ్చని గైనిక్ హెడ్ డాక్టర్ చాయా దేవి సూచించారు.మరోవైపు కిడ్నీ సమస్యలు తలెత్తిన వారు సమతలు ఆహారం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆహారం తో పాటు సరియైన క్రమంలో శరీరానికి కావల్సినంత మంచి నీటిని తాగాల్సిన అవసరం ఉందన్నారు.అధిక మొత్తంలో నీళ్లు తాగినా లేక తక్కువ నీళ్లు తాగినా కిడ్నీ పై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కిడ్నీ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు, రోగులు వారి బంధువులకు పవర్ ప్రజెంటేషన్ చేసి అవగాహన కల్పించారు.కిడ్నీ సమస్య తో బాధపడుతున్న వారికి డయాలసిస్ చేయడం అనవాయితీగా వస్తుందని అటువంటి వారికి కుటుంబ సభ్యులు సహకారం చాలా అవసరమని సూచించారు. డయాలసిస్ సమయంలో రోగులు శారీరకంగా బాధను అనుభవిస్తారని వారికి అండగా నిలువాల్సిన అవసరం ఉందని ఆసుపత్రి సీఈఓ డాక్టర్ యోబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఛాయ దేవి , మేరి డెవిడ్ నర్సింగ్ సంపరెండెంట్, అఖిల డైటీష్టియన్ సిస్టర్ శోభ, ఐసియు ఇచార్చి, మెడికల్ అధికారి డాక్టర్ రంగనాథ్ , డాక్టర్ లావణ్య, డాక్టర్ రాఘవేంద్ర,భగవాన్ మహావీర్ డయలైసిన్ సెంటర్, స్టాఫ్ ఎబెల్, కృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.





## వైద్యశాఖలో కట్ చేసిన పద్ధతి నివేదిక ఇవ్వాలని ఆదేశం

**వనపర్తి విశాలభారతి:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో అధికార దుర్వినియోగం, అడ్డగోలు చెల్లింపులు అని వచ్చిన వార్త పై సమగ్ర విచారణ నిర్వహించాల్సినదిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మార్చి, 13న ఓ దినపత్రికలో వచ్చిన అడ్డగొలు చెల్లింపులు కథనంపై వైద్య శాఖ డిప్యూటీ డి.యం.హెచ్.ఒ , సిబ్బందినీ గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ కు పిలిపించి సంజాయిషీ కోరారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖకు వచ్చిన మొత్తం నిధులు, ఖర్చు చేసిన వివరాలతో కూడిన నివేదికను మూడు రోజుల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయం పై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను సమర్పించాల్సినదిగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను ఆదేశించారు.



## ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ,విశాలభారతి:** రోడ్డు ప్రమాదంలో నయా యనిర్ణేతగా ఇటివలే మృతిచెందిన బాల్కొండ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ జలంధర్ కుటుంబానికి పోలీసులు ఆర్థిక సహాయం అందజేశారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి రూ.50 వేలు,అలాగే స్టేషన్ ఎస్సై కే.గోపి రూ.28 వేల నగదుని అతని కుటుంబ సభ్యులకు ఆర్మూర్ రూరల్ సీఐ కె.శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులు తీసుకున్న నీలం మధు

- నీలంకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి.

**పటాన్ చెరు,విశాలభారతి:** తన జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా నిలబడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం 16 కార్పొరేషన్ లలో ఒకటిగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీలం మధు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



శంకరంపేట్ మండలంలోని గునుకుల్ తండా , బుజ్రాన్ పల్లి ,టెంకటి , అరెపల్లి , కమల పూర్ గ్రామాలలో సీసీ రోడ్డు పనులకు నారాయణ్ ఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మరియు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు



## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం

**నారాయణఖేడ్ విశాలభారతి :** ఖేడ్ లోని బసవ కళ్యాణమండపం వీరశైవ లింగాయత్ సంఘం సభలో జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ కుమార్ షెత్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందనీ అన్నారు. గతంలో 2009లో అప్పటి సీఎం వైఎస్ఆర్ ఖేడ్ పర్యటన వచ్చినప్పుడు లింగాయత్ లను బీసీలు చేర్చినట్లు ప్రకటించారని గుర్తు చేశారు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పలు కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ .వైస్ చైర్మన్ దారం శంకర్ .రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేష్ శెట్కర్.యువ నాయకులు సాగర్ శెట్కర్
పాల్గొన్నారు

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం

**సైదాపూర్,విశాలభారతి:** మండలం లస్మన్నపల్లి గ్రామంలో నాల్గోవ రోజు కోనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటిర్ల శ్రమదాన కార్యక్రమాలు విఎస్ఆర్ డిగ్రి కళాశాల కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలింటర్లు గురువారం రోజున వైకుంఠధమం పల్లె ప్రకృతి వానంలో మొక్కలకు చుట్టూ గుంతలు చేసి,నీళ్లు పోసి కలుపు మొక్కలను ఏరివేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీ లక్ష్మి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గబ్బేటి తిరుపతి,కో ఆర్డినెటర్ కూన కోమల,సిద్ధమల్ల విజయ్,పోతిరెడ్డి హరిష్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- మంత్రి పొన్నం ప్రభాకర్.



**సైదాపూర్,విశాలభారతి:** మండలంలోని వివిధ గ్రామాల్లో 18 పనులకు 75 లక్షల విలువైన నిర్మాణాలకు శంఖు స్థాపన కిచెన్ షెడ్లు,టాయిలెట్ల నిర్మాణం,ఓపెన్ జిమ్ తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూఈ నియోజకవర్గం ప్రత్యేక ప్రాధాన్యత తో పనులు అన్ని పూర్తి చేస్తున్నామని మీ అందరి ఆశీర్వచనం తో ఎమ్మెల్యే గా గెలిచా పార్టీ లో సీనియర్ కావడం వల్ల మంత్రి ని అయ్యానని రాజకీయాలకు అతీతంగా ఎలాంటి ఇబ్బందులూ ఉన్న కార్యకర్తలు నా దృష్టికి తీసుకురావాలని పార్టీ సీనియర్ నాయకులు ఎంత బిజీ గా ఉన్న నియోజకవర్గ సమస్యలు ఏమో ఉన్న తీరుస్తానని కార్యకర్తలకు చెప్పారు.హుస్నాబాద్ లో ఉన్న సిద్ధిపేట మండలాలకు నేను ఎమ్మెల్యే అయిన కలెక్టర్ ఎమ్మెల్యే గా ఉండి పనులు చెప్పించాలని చెప్పా కరీంనగర్ లో ఉన్న మండలాల విషయంలో కూడా కలెక్టర్ పనులు చేపించలి వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చేస్తామన్నారు.కాంగ్రెస్ రాగానే వర్షాలు రాకుండా కరువు కు కారణం కాంగ్రెస్ కాదు అని అన్నారు.సెప్టెంబర్ లో కాంగ్రెస్ అధికారంలో లేదు నీటి సమస్య ఊర్లలో రాణియకుండా చూస్తామన్నారు.ప్రజలు ఏమి అడిగిన చేయండి ఒక్క బిందె పట్టు కొని బయటకు వచ్చే సమస్య రావద్దని నీళ్ల సమస్య రాకుండా నియోజకవర్గానికి 3.5 కోట్లు తీసుకొచ్చాం నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి పాఠశాలల సమస్యలు కిచెన్,టాయిలెట్స్ పూర్తి చేయాలన్నారు.హుస్నాబాద్ లో ఉన్న ఏ పాఠశాల కి ఎం కావాలన్న పరిష్కరిస్తననారు. విద్యా కు మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని సాగు నీరు సమస్యను కూడా పరిష్కరిష్కరిస్తమన్నారు. వాటర్ ప్యుర్ ఫైడ్ ప్లాంట్ పెడతాం ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్స్ పూర్తి కావాలన్నారు. సిఎస్ బలవికాస అధికారులతో కూడా మాట్లాడం విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పాఠశాలల మరమత్తులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు సంతోష్,ఓదేలు,చాంద్ పాషా,చైతన్య,అరుణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, గుండారపు శ్రీనివాస్, తహసిల్దార్ దూలం మంజుల,ఊస కోయిల రాఘవులు,పరకాల రమేష్ గౌడ్, కొండాల్ రెడ్డి,తాళ్లపల్లి చిన్న వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు సారబుడ్ల రాజిరెడ్డి,బొమ్మగాని రాజు,కార్తీక్,రమేష్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మాజీ సర్పంచులు జిల్లా స్థాయి అధికారులు గ్రామ శాఖ అధ్యక్షులు వెల్ది రాజు మారుపాక తిరుపతి కాశివేణ రవీందర్ జేల్లా కార్యకర్తలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ కుమార్...
- తాగునీటి కోసం రూ.81.65 లక్షలు మంజూరు



**బాల్కొండ,విశాలభారతి:** వేసవి కాలంలో బాల్కొండ నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తాగు నీటి పైప్ లైన్ల మరమ్మత్తుల కొరకు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఎస్.డి.ఎఫ్ నుండి రూ.81.65లక్షల నిధులను మంజూరు చేయించారు.గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన పైప్ లైన్ల రిపేర్లని ఇప్పుడు మంజూరైన నిధుల ద్వారా తీక్షణమే బాగు చేసి తాగునీటి సమస్యను తీర్చాలని రూరల్ వాటర్ సప్లై అధికారులకు సునీల్ సూచించారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని ఆయన తెలిపారు.

## ఆరెకటికలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ఆర్మూర్,విశాల భారతి;** అరె కటికలకు కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని అఖిల భారత్ ఆరెకటిక సంఘం తెలంగాణ రాష్ట్ర. ఆర్గనైజషన్.సెక్రటరీ.. గజీబింకర్. నరేష్. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు గత ప్రభుత్వాల మాదిరిగా ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆరెకటికలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం అన్నియావేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రకటించిన 16 బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంజరిగింది అందులో ఆరెకటిక కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం రాష్టంలో అత్యధికంగా వెనుకబడిన కులం ఆరెకటిగా కులం పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరె కటికలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడమైనది కానీ మన తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు ఏర్పాటు చేయలేదు కాబట్టి మా ఆరె కటికల కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .



## ఆర్థిక సహాయం అందజేత

**బాల్కొండ,విశాలభారతి:** రోడ్డు ప్రమాదంలో ఇటివలే మృతిచెందిన బాల్కొండ పోలీస్ స్టేషన్ హోంగార్డ్ జలంధర్ కుటుంబానికి పోలీసులు ఆర్థిక సహాయం అందజేశారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి రూ.50 వేలు,అలాగే స్టేషన్ ఎస్సై కే.గోపి రూ.28 వేల నగదుని అతని కుటుంబ సభ్యులకు ఆర్మూర్ రూరల్ సీఐ కె.శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ఎమ్మెల్యే వేముల

**బాల్కొండ,విశాలభారతి :** రాజ్యసభ సభ్యుడు ఎంపీ సంతోష్ కుమార్ నిధుల నుండి బాల్కొండ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు మంజూరైన రూ.1.93 కోట్ల నిధుల ప్రొసీడింగ్ కాపీలను, గ్రామాభివృద్ధి కమిటీ, ఆయా సంఘ కమిటీ సభ్యులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా వేల్పూర్ గ్రామ ప్రజల తరపున,కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వేల్పూర్ తరపున ఎంపీ సంతోష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**బాల్కొండ,విశాలభారతి:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ డీఈఈ హరిచంద్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు భీమ్‌గల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్లో సీజీఆర్ఎఫ్ విద్యుత్ వినోయోగదారుల పరిష్కార వేదిక ఉదయం 10:30 నుంచి 01:00 గంటల వరకు ఉంటుందని అన్నారు.భీమ్‌గల్,వేల్పూర్ మండల కేంద్రంలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.



## సిఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండలం మెండోరా గ్రామ డ్వాక్రా మహిళా సమాఖ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి కుంట రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడానికి హైదరాబాదులో లక్ష మందితో మహిళా శక్తి సభ నిర్వహించడం జరిగిందని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంలో భాగంగా,రానున్న రోజుల్లో మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దురదృష్టవశత్తు మహిళా సంఘ సభ్యురాలు చనిపోతే ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి పది లక్షల బీమా సౌకర్యం పథకం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఉచిత సిలిండర్ గృహ జ్యోతిలో భాగంగా జీరో బిల్లు లాంటి పథకాలను చూసి మహిళలు ఎంతో సంతోష పడుతున్నారని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి భద్రాచలంలో ప్రకటించినట్లుగా త్వరలోనే పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఇల్లు లేని పేద మధ్యతరగతి మహిళలకు ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇళ్ళను నిర్మించడం జరుగుతుందని,మహిళల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిసిలు,కుంట శ్రీనివాస్,పురస్తు నరేష్,మహిళా సమాఖ్య సభ్యులు పుష్ప,వినోద, సుమలత, యాస్మిన్,200 మంది మహిళా సంఘ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్,ఉపాధ్యక్షులు లింబాద్రి,పల్లె శేఖర్, గంగాధర్,యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగయత్ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

- మాణిక్ రావు పటేల్

**నారాయణఖేడ్,విశాలభారతి:** నాగల్గిద్దా మండల్ ముక్టపూర్ గ్రామానికి చెందిన మాణిక్ రావు పటేల్ గురువారం మాట్లాడుతూ వీరశైవ లింగయత్ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు కు జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ కృషి ఎంతో ఉంది అన్నారు. గతంలో లింగయత్ కులాన్ని బీసీ లుగా మార్చాలని అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఉండగా సురేష్ షేట్కార్ కృషితో లింగయత్ లను దివంగత ముఖ్య మంత్రి వైస్సార్ బీసీలుగా మార్చారు .ఇప్పుడు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ సురేష్ షేట్కార్ ప్రకటించింది అని బీసీ .ఎస్సీ. ఎస్టీ మైనారిటీ .అభివృద్ధి కోసం గతం లో సురేష్ షేట్కార్ కృషిచేసారు. సురేష్ షేట్కార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలనీ విజ్ఞప్తి చేశారు,



లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటు కృషిచేసిన రేవంత్ రెడ్డి , బీసీ శాఖ మాత్యులు కృతజ్ఞతలకు మాణిక్ రావు పటేల్ తెలిపారు.



## సన్నం రకం వడ్లే శ్రీరామరక్ష

- వేసంగిలో పెరిగిన సాగు విస్తీర్ణం
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**ఆర్మూర్, విశాల భారతి:** వేసంగిలో సన్నం రకం కు చెందిన వరి ని అధిక మొత్తంలో సాగు చేశారు జిల్లా వ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా వరిని సాగు చేస్తే అందులో ఎక్కువ మొత్తంలో సన్నం రకం కు చెందిన రకాలను సాగు చేశారు, ఈ సంవత్సరం సన్నాల విస్తీర్ణం పెరిగింది వాతావరణం అనుకూలించడంతో చీడ పీడలు ఆశించలేదు ఎకరానికి సుమారుగా 24నుండి 26 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అదేవిధంగా నీటి తడులు కూడా తక్కువగా అవసరం పడుతుంది, దొడ్డు రకం సాగు చేయడం వలన చీడపీడలు ఆశించి దిగుబడి తగ్గుతుంది సన్నారకం వరికి రెండు తడులు తక్కువ అవసరం అవుతుంది దొడ్డు రకం వరికి మూడు తడులు ఎక్కువగానీటి తడులు అవసరం ఉంటుంది సన్నాలకు ప్రభుత్వం బి గ్రేడ్ ప్రకారం మద్దతు ధరరూ. 2,183 కల్పిస్తుంది ఇప్పుడున్న పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి సన్న రకం సాగుచేసిన రైతులకు నీటి తడులు తక్కువ అవసరం ఉంటుంది సన్న రకం వరి దాదాపుగా కోతకు వచ్చింది సన్న రకం పండించిన రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు

**దూడ వెంకటేష్ (మాజీ ఎంపిటిసి) రైతు**

తనకున్న నాలుగు ఎకరాలలో గంగా కావేరి రకం కు చెందిన సన్నాలను వేయడం జరిగింది 15 నుండి 20 రోజులలో కోతకు వస్తుంది , ఆశించిన మేరకు చీడపీడల నుండి రక్షణ పొందడం జరిగింది సన్నాలు సాగు చేయడం వలన పంట ముందే వస్తుంది

**వాజిద్ హుస్సేన్ నిజామాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి**

రైతులు సన్నారకం పండించడంతో అధిక లాభాలు పొందడానికి అవకాశాలు ఉన్నాయి మార్కెట్లో సన్న రకం వడ్లకు డిమాండ్ ఉంది ఈ సంవత్సరం రైతులు సరియైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

- పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణకై జిల్లా వ్యాప్తంగా రేపటినుండి సాముహిక టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 85 వేల పద్దెనిమిది పశువులకు ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు నెలరోజుల పాటు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించ డానికి పశువైద్య అలాగే పశుసంవర్ధక శాఖ ద్వారా 260 మంది సిబ్బందితో 63 టీముల ద్వారా సకల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ టీకా కార్యక్రమాన్ని జిల్లా సమస్త పశుపోషకులు సద్విని యోగం చేసుకొని తమ పశువులు ప్రమాదకరమైన ఈ వ్యాధి భారిన పడకుండా జాగ్రత్తపడాలని జిల్లా కలెక్టర్ యస్ . వెంకటరావు సూచించారు.



# రాష్ డ్రైవింగ్ కు ఇక ఫుల్ స్టాప్

- 60 ఫిట్ల రోడ్లో స్పెషల్ డ్రైవ్
- పట్టణ ట్రాఫిక్ పోలీసులు
- పలువురు యువకుల వాహనాలు పట్టివేత

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలో హారన్ మోతలు, రాష్ డ్రైవింగ్ తో హడలెత్తిపోతున్న 60ఫిట్ల రోడ్ పై పట్టణ, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నజర్ పెట్టారు. ప్రతి రోజు ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్డు ప్రమా దాలతో భయం భయంగా ప్రయాణం సాగిస్తున్న తల్లి దండ్రులకు, విద్యార్థిని విద్యార్థులకు, వాహనదారుల కు ఇది కొంత ఉపశమనంగా మారింది. గురువారం సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వ ర్యంలో గురువారం 60 ఫిట్ల రోడ్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న పలువురు యువకుల వాహనాలను పట్టుకొని విచా రించారు. వాహనాలకు సరైన కాగితాలు, లైసెన్సులు లేకపోవడంతో అట్టి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సదరు యువకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక ప్రతిరోజు 60 ఫీట్ల రోడ్లో డ్రైవ్ కొనసాగించడంతో పాటు యువకుల కు కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.




# మార్క్సిజం అజేయం

**కోదాడ, విశాల భారతి:** పట్టణంలోని లాల్ బంగ్లాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మా ర్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ కారల్ మార్క్స 141వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉద యగిరి పాల్గొని మాట్లాడుతూ చీకట్లో మగ్గే శ్రామిక వర్గానికి వెలుగు దారి చూపిన అరుణ తార కామ్రేడ్ కారల్ మార్క్స అని, పెట్టుబడుల పుట్టల గుట్టును బట్టబయలు చేసిన మహోన్నతుడు మానవాళి మనుగడ కోసం శ్రామిక వర్గ విముక్తికై కమ్యూనిజం అనే ఓ మంచి మానవతా విధానాన్ని ఈ లోకానికి అందించిన ప్రపంచ మేధావి, అనేక కష్టనష్టాలు ఎదురైనా రాజ్యాలే వెలివేసినా చలించని సాహసి, తాను అందించిన అనేక రచనలు ఈ ప్రపంచ మానవాళి ముఖచిత్రాన్ని మార్చాయి అన్నారు. మానవాళి ఉన్నంతవరకు కామ్రేడ్ కారల్ మార్క్స చరిత్ర ఈ లోకాన నిలిచి ఉంటుందని కొనియాడారు. పెట్టుబడి శక్తులు ఎన్ని కుట్రలు చేసినా సమాజంలో మార్క్సిజం అజయమైన శక్తిగా నిలుస్తుంది ఆయన కలలుగన్న సమాజం ఆవిర్భవిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కా ర్యదర్శి వి నరసింహారావు సలీం, కాశీం తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వంపై పోరాడుదాం

- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య

**గరిడేపల్లి, విశాలభారతి:** మండల కేంద్రంలోని వెలిదండ గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు మేకల కనకారావు అధ్యక్షతన సంయుక్తా కిసాన్ మోర్చా(ఎస్ కె ఎం) పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై, నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రైతుల, కార్మి కుల, దేశవ్యాప్త ప్రజల పైన దుర్మార్గమైన విధానాలు అవలంబిస్తు పెట్టుబడిదారులకు బహుళజాతి సం స్థలకు సంపన్న వర్గాలకు ఊడిగం చేస్తూ దేశాన్ని దివాలా తీయిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతులకు గత ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలైన మద్దతు ధరకు చట్టబద్ధత తదితర అనేకడిమాండ్ల పై నేటికీ మాట కూడా మాట్లాడకుండా కుండా మభ్యపెడు తూ రైతాంగాన్ని మోసం చేస్తున్నాడని అన్నారు. రైతాంగం తమ హక్కుల కోసం ఉద్యమిస్తుంటే నిర్బం దాన్ని ప్రయోగిస్తు అణచివేయాలని చూస్తున్నాడని అన్నారు. మోడీ ప్రభుత్వ ప్రజా హంతక పాలనకు దేశ ప్రజల చేతిలో ఓటమి తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామల్ల శ్రీను, అరుణోదయ జిల్లా నాయకులు గండు నాగేష్, రైతు కూలీ సంఘం నాయకులు మాశెట్టి అంజయ్య, చనగాని పెద్ద సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.






# నిబంధన ఉల్లంఘిస్తే అధికారులపై చర్యలు తప్పవు..!

**వనపర్తి, విశాలభారతి:** ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించేలా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వర్తించాలని వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం జిల్లా కలె క్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి హాల్లో పార్లమెంటు ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తి తో కలిసి నోడల్ అధికారులు, సెక్టరియల్ అధి కారులు, ఎస్.ఎస్.టి/ఎఫ్.ఎస్.టి బృందాలు, పోలీస్ అధికారులు తదితర ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణ బాధ్యతల పై అవగాహనా, శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమవళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి వస్తుందని, నోడల్ అధికారులతో పాటు ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలనీ ఆదేశించారు. ఎన్ని కల విధుల్లో పని చేసే సిబ్బంది తెలిసి తెలియక చేసే తప్పులకు సైతం అవకాశం ఇవ్వకూడదని చెప్పారు. అందరూ భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) నిబంధనల కు అనుగుణంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పని చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే తొలి 24, 48, 72 గంటల్లో తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో నోడల్ అధికారికి సంబంధించిన విధులు వారి బాధ్యతలను వివరిస్తూ ప్రొజెక్టర్ పై చూపిస్తూ అవగాహన కల్పించారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని, అప్పుడే సమస్యలు రాకుండా చేయవ చ్చని చెప్పారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కుపై స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోని ఏ అభివృద్ధి పనులను మొదలు పెట్టడానికి వీల్లే దని సూచించారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని, ఎన్ని కల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసు కోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. ఎన్ని కల్లో భాగంగా పౌరుల నుంచి మొబైల్ యాప్ ద్వారా కానీ, ఇతర మాధ్యమాల ద్వారా కానీ వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి, చర్యలు తీసుకొని రిపోర్టు సమ ర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులం దరికీ సీ విజిల్, ఈ ఎస్ఎంఎస్, ఎన్ కోర్ అప్లికేషన్ లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ అంశంలో పోలీసు అధికారులు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా బెల్టు షాపుల విషయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. బైండోవర్ కేసుల అంశంలో అధికారులు అప్రమత్తం గా ఉండి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్క పోలీసు అధికారి ఎన్నికల విధుల్లో నిష్పక్షపాతంగా, జాగ్రత్తగా పని చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎఫ్వో నవీన్, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ వెంకటేశ్వర్, అందరు నోడల్ అధికారులు, సెక్టర్ అధికారులు, ఫ్లైయింగ్ సర్వేవలెన్స్, విజిలన్స్,వీడియో బృందాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఓటు హక్కును వినియోగించుకోవాలి

- హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్.

**సైదాపూర్, విశాలభారతి:** మండల కేంద్రంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగిం చుకోవాలని నుండి హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్ పలు వీధుల గుండా కవాతు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితిగతులను మార్చే శక్తి ఓటుకు వున్నది. ఒక వ్యవస్థకు ప్రజా ప్ర తినిధి ఎంత అవసరమో,ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకు నేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా,రాజకీయ తంతుగా భావిస్తున్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి,మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ప్రజాస్వామ్య వర్ధిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగం లో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవలసి వుంటుంది. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు. మనలో నుంచే వచ్చింది అన్నారు జాతిపిత మహాత్మా గాంధీ.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే పౌరులు తమ బాధ్యత గురించి తెలుసుకోవాలి. అందుకే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరుతున్నాను.ఓటు అనే రెండక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తుంది.కుల,మత, ప్రాంత,లింగ, జాతి,భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 కల్పిస్తున్నది. ఓటు హక్కు కల్పించారు.ఓటు హక్కు అనే పదం లాటిన్ సఫ్రాగియం నుండి వచ్చింది , చాలా చోట్ల వయసు, పౌరసత్వ స్థితి ఆధారంగా ఓటు హక్కు ప్రత్యేకించి పరిమితం చేయబడింది.కొన్ని దేశాల్లో అదనపు ఆంక్షలు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం,కేశవపట్నం ఎస్ఐ లక్ష్మారెడ్డి పారా మిలటరీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ నియోజకవర్గ తాసిల్దార్, ఎస్సై, సిఐ లకు రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహారావు ఆధ్వర్యంలో, మరిపెడ మండలం తహసిల్దార్ కార్యాలయంలో సాధారణ పార్లమెంట్ ఎన్నికలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో డోర్నకల్ నియోజకవర్గ మండలాల తాసి ల్దార్లు, ఎస్సైలు, సీఐలకు రూట్ మ్యాప్ లను తయారు చేయడం, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ కేంద్రా లలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయడం. పోలింగ్ రోజున తీసుకోవలసిన తీసుకోవలసిన చర్యల గురించి తగు సూచనలు చేశారు.



# ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో మెగా హెల్త్ క్యాంప్

**భువనగిరి, విశాలభారతి:** రాచకొండ పోలీసు సిబ్బం దికి యాదాద్రి భువనగిరి ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.రాచకొండ సిపి డా.తరుణ్ జోషి ఐపిఎస్ ఆదేశాలతో, డిసిపి అడ్మిన్ ఇందిర పర్యవేక్షణలో యాదాద్రి భువనగిరి ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు సాయుధ పోలీస్ సిబ్బంది మరియు భువనగిరి జోన్ పోలీస్ వారికి మార్చి 11,12 తేదీల్లో రెండు రోజుల పాటు ఫాస్టింగ్ ఉచిత ఆరోగ్య రక్త పరీక్ష లు లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ సహకారముతో కిమ్స్ హా స్పిటల్ వారు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ హెల్త్ క్యాంపులో 357 రక్త పరీక్షలు, 344 ఈసీజీ పరీక్షలు, 255 మందికి 2Decho టెస్టులు చేయడం జరిగింది. అనంతరం పరీక్షలకు సంబంధించిన రిపోర్టులు అందజేయడం జరిగింది. ఈ రిపోర్ట్ లను కిమ్స్ డాక్టర్స్ ఉజ్వల సింగ్, సాహితీ, పూనం, సౌమ్య, సాహితీ లు పరిశీలించి అవసరమైన వారికి చికిత్సకు సంబంధించిన తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ హెల్త్ క్యాంప్ లో కిమ్స్, సౌజన్య డెంటల్,డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ పోలీస్ సిబ్బందికి బిపి, షుగర్, డెంటల్, కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, యూనిట్ డాక్టర్ సరిత, లిబర్టీ జనరల్ ఇన్సూరెన్స్ డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అరుణ్ శంకర్, అడిషనల్ డిసిపి వినోద్ కుమార్ పాల్గొన్నారు.




# పంటలకు గ్యారెంటీ చట్టం చేయాలి

- రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

**సూర్యాపేట, విశాలభారతి**: కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గ్యారంటీ చట్టం చేయాల ని,స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని,రైతాంగ ఉద్యమం సందర్భంగా రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో సంవత్సరాని కి కాలానికి పైగా జరిగిన రైతాంగ ఉద్యమం సందర్భం గా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. స్వా మినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేస్తామని చెప్పి పట్టించుకోవడం లేదన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు ఉద్యమాలు నిర్వహిస్తుంటే ఉద్యమా న్ని అణిచివేయడం కోసం సైనికులు, పోలీసుల చేత రోడ్లపై మెకులు కొట్టించడం దుర్మార్గమన్నారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించే విధంగా వ్యవహరిస్తూ కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశ వ్యవసాయ రంగాన్ని పెట్టాలని చూస్తుందన్నారు. అంబానీ ఆదానీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ రైతులను నిర్లక్ష్యం చేస్తున్న మోడీ విధానాలను ప్రతిఘటించాల ని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, ప్రజా సంఘాల నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు కోట గోపి తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

- కొండమీద గోవిందరావు

**సూర్యాపేట, విశాలభారతి:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో జర్నలిస్టు జేఏసీ జిల్లా అధ్య క్షుడు బొజ్జ ఎడ్వర్డ్ అధ్యక్షతన ఈనెల 16వ తేదీన జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో జరిగే మాదిగ సమ్మేళన కర పత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ముందు మాదిగలకు న్యాయం చేసేలా ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాయమాటలు చెప్పి బిజెపి ప్రభు త్వం మాదిగలను మోసం చేస్తుందని గతంలో ఇచ్చిన విధంగా వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకటన ఏమైందని ప్రశ్నించారు. త్వరలో ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో మరోసారి బిజెపి మాదిగల ఓటు బ్యాంకు లబ్ధి కోసం వర్గీకరణ అంశాన్ని తెరమీద తెచ్చే ఆలోచన చేస్తుందని ఆరోపించారు. బిజెపి అంతం మాదిగల పంతంగా త్వరలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హె చ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యం లో మాదిగ సమ్మేళనం పేరుతో మాదిగ సంఘాలను ఐక్యం చేయడమే కాకుండా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేలా ఉద్యమాలను ఉదృతం చేస్తా మని తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ సమాజం మొత్తం బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా బిజెపి ఆనవాళ్లు లేకుండా చేయడమే మాదిగల లక్ష్యం అని హెచ్చరించారు. కార్యక్రమంలో సూర్యా పేట నియోజకవర్గ ఇన్చార్జి జఫ్యాన్య, పట్టణ అధ్యక్షుడు కందుల నాగరాజు, జిల్లా యువజన అధ్యక్షుడు బొజ్జ సంజయ్, మామిడి శంకర్ , మామిడిశ్రవణ్, పడిసిరి వెంకట్ , ప్రవీణ్,వల్లాస్ శంకర్, వలపట్ల రవి, రఘు,ఎ నీష్ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరచిన ప్రభుత్వాలు



**భద్రాచలం, విశాలభారతి:** దక్షిణ భారతదేశంలో అత్యంత పేరు ప్రతిష్టలు కలిగిన ప్రాంతం భద్రా చలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రదేశం స్వదేశీయులే కాకుండా విదేశాల నుండి కూడా ఈ ప్రదేశాన్ని చూసేందుకు భక్తులు వస్తుంటారు. కానీ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచటంలో అనేక ప్రభుత్వా లు విఫలమైన వని చెప్పాలి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో విశాలమైన భూభాగంతో ఈ భద్రాచలం డివిజన్ 8 మండలాలతో అధిక విస్తరణ కలిగి ప్రజలు సుఖ శాంతులతో రాములోరి సన్నిధిలో ప్రకృతి విపత్తులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంతో జీవించడా నికి ఈ ప్రాంతం అనుకూలంగా ఉండేది కానీ నేడు దానికి భిన్నంగా భద్రాచలం కనుమరుగయ్యే పరి స్థితి కనిపిస్తుంది. భద్రాచలం పట్టణం వరకే మిగిలి మిగతా భూభాగం మొత్తం ఆంధ్రలోకి పోవడం వలన భద్రాచలం రూపురేఖలు మారిపోయాయి రాములోరి భూములు ఉష్ణగుండాల పర్యాటక ప్రాంతం ఎటపాక జటవాయువు చరిత్ర కలిగిన ముఖ్య ప్రదేశాలు ఆంధ్రాలో కలవడం వలన ఈ ప్రదేశాలకు ప్రాముఖ్యత తగ్గిపోయింది. దీన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వా లు పట్టించుకోవడమే మర్చిపోయాయి.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
6
శుక్రవారం,
15.03.2024
హైదరాబాద్

# పనులను వేగవంతంగా పూర్తి చేస్తాం..

- ప్రజాపాలన పెండింగ్ పనులను పూర్తి చేసి తీరుతాం..
- గద్వాల- మాచర్ల రైల్వే లైన్ ద్వారా దశాబ్దల కల నెరవేరానుంది.
- వనపర్తి జిల్లాలో ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి.
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డి.



వనపర్తి, విశాలభారతి:: గత ప్రభుత్వం వల్ల ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరిగిందని, నియోజకవర్గంలో పెండింగ్ పనులను త్వరగతిన పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ కట్టుకున్న ప్రగతి భవన్ ఇనప కంచాలతో ఏర్పరచుకున్న ప్రహరీ గోడను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుల్డోజర్స్ తో కూల్చివేసి ప్రజాభవన్ గా నామ కరణం చేసామన్నారు. గత పాలకుల వల్ల దశాబ్ద కాలం ప్రజలు ఎన్నో అవంతరాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల స్కీమును ఇంప్లిమెంటేషన్ చేయడానికి సానుకూలంగా ముందుకెళ్తున్నామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కలలుగన్న బంగారు తెలంగాణ సిద్ధించ కపోయిన ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. రానున్న కాలంలో వ్యవసాయదారులకు నీటి ఎద్దడి లేకుండా స్టోరేజ్ కి సంబంధించి బ్రాంచ్ కెనాల్ ను, ఆయకట్టు ద్వారా వ్యవసాయ పొలాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికల రూపొందించమన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలు చేయాలని, హౌసింగ్ బోర్డ్ ద్వారా నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్ద కాలంగా వేచి చూస్తున్నా గద్వాల మాచర్ల రైల్వే లైన్ క్లియర్ అయిందని గుర్తు చేశారు. వనపర్తి నియోజకవర్గంలో ప్రజలు కోరుకున్న విధంగా అభివృద్ధి చేసేందుకు పలువురు సహకరించినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో రోడ్ల సుందరికరణ పనులు, టౌన్ హాలు, మెడికల్ కళాశాల భవనాలు, ఇంజనీరింగ్ కళాశాల భవనాలు, వనపర్తి పెబ్బేరు రహదారి వంటి పలు రకాల పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటి అన్నిటినీ పోటీ చేసేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో వచ్చిన నిధులను వెనక్కి వెళ్లినట్లు తెలిసిందని, వాటిని మళ్లీ తీసుకొచ్చి వనపర్తి అభివృద్ధి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు తప్పుగా ఉన్నాయని, ఫారెస్ట్ భూములు 28 వేల ఎకరాలు ఉన్నట్లు , రెవెన్యూ భూముల్లో 2000 ఎకరాలు ఫారెస్ట్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసింది కృషి చేస్తానన్నారు. జిల్లా కేంద్రంలో వనపర్తికి తరమానికంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాల భవనం పూర్తిగా శిథిలవస్తులు ఉందని, ఆ భవనాన్ని కొంతపుంతలతో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి వినియోగంలోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, కమ్మర్ మియా కిరణ్ కుమార్ ,బి కృష్ణ, నందిమల్ల యాదయ్య ,ఎండి బాబా , అనిస్, వేనా చారి వెంకట్ నారాయణ, పెంటన్న , రాగి వేణు, సేవాదళ్ జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

- శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ యందు గురువారం స్వపరిపాలన దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు అధికారులుగా సీఎం , విద్యాశాఖ మంత్రి, కలెక్టర్, డిఈవో , డిప్యూటీ డి ఈ వో , ఎంఈవో , ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రను అద్భుతంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాఠశాల కరస్పాండెంట్ అనిత మోహన్, ప్రిన్సిపాల్ జగన్ మోహన్, విద్యార్థులందరినీ అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన చదువులు చదివి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని అందరిని అభినందించడం జరిగింది.




## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- హాస్పిటల్ ముందు కార్మికుల ధర్నా
- సూపరిన్టెండెంట్ కు వినతి

**భద్రాచలం, విశాలభారతి:** ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చెల్లించవలసిన ఏడు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ హాస్పిటల్ కాంట్రాక్ట్ శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ ల్యాబ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి సూపరిండెండెంట్ డాక్టర్ రామకృష్ణకు వినతిపత్రం అందించారు. రెండు రోజుల్లో వేతనాలు చెల్లించడానికి ప్రయత్నిస్తామని డాక్టర్ రామకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎం బి నర్సారెడ్డి, గడ్డం స్వామి లు మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, ల్యాబ్ విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు గత ఏడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ రమా, కృష్ణ, కుమారి, రమణ, మమత, వరలక్ష్మి, పెద్ద రమణ, సెక్యూరిటీ గార్డ్స్ నాగరాజు, నరేంద్ర పేషంట్ కేర్ సుల్తాన్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నిధులతో పైప్ లైన్ ఏర్పాటు

**నడిగూడెం, విశాలభారతి**: మండలంలోని గ్రామాల్లో మంచినిటీ ఎద్దడి నివారణ కొరకు ఎమ్మెల్యే నిధులతో మంచినీటి బోర్లను పైపులైన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కరివిరాల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుర్రం నీలిమా గాంధీ తెలిపారు. గురువారం మండలంలోని కరివిరాల తెల్లబెల్లి ఏక్లాస్ ఖాన్ పేట, ఏక్లాస్ ఖాన్ పేట తండా, శ్రీరంగాపురం బృందావనపురం, నడిగూడెం గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే ఉద్దేశంతో అభివృద్ధి ప్రదాత నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెలే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల నిధుల నుండి బోర్లు అంతర్గత పైపులైన్ ల ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించి గ్రామాల్లో ప్రజలకు మంచినీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కరివిరాల వెంకట్రాంపురం గ్రామాలకు మంజూరైన 10 లక్షల రూపాయలతో రెండు త్రాగునీరు బోర్లు పైపులైన్లను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఉత్తమ్ దంపతుల నాయకత్వంలో మండలం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, జానీ కొల్లు ప్రసాద్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని తంగేడిపల్లి లోని జిల్లా పరిషత్ పాఠశాలకు NRI బండారు మయూర్ రెడ్డి కంప్యూటర్లు సుమారుగా 2 లక్షల విలువ కలిగిన ఐదు కంప్యూటర్లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి భార్గవి గారికి అందజేశారు. ఈ సందర్భంగా మయూర్ రెడ్డి ప్రతినిధులు డిఎల్ రెడ్డి మరియు మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన పెంపొందించుటకు మేము ఇన్స్ట్రక్చర్ లను పెట్టి శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. పాఠశాలకు కంప్యూటర్లను బహుకరించినందుకు మయూ రెడ్డి గారికి మరియు బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని రోజ్ బర్డ్ పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మరియు ప్రముఖ వ్యక్తులుగా రాజకీయ నాయకులుగా తమ తమ బాధ్యతలు నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బేగం జానీ మాట్లాడుతూ పిల్లలు ప్రతి ఒక్క పాత్రలో అద్భుతంగా జీవించారని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కరువు జిల్లాగా ప్రకటించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**నూతనకల్,విశాలభారతి**: మండలం శివారు గ్రామమైన బిక్కు మల్ల గ్రామం వద్ద ఎండిపోయిన పంట పొలాలను తుంగతుర్తి నియోజకవర్గపార్టీ నాయకత్వంతో కలిసి పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 23 మండలాలలో ప్రతి మండలో బావులు,బోర్ల ,చెరువులోని నీరు తగ్గిపోయి పొట్ట దశలో వందలాది ఎకరాలుభూములు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులను ప్రభుత్వం వెంటనే మండలాల వారీగా నష్టపోయిన రైతులను గుర్తించి ఎకరానికి 20వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేకమంది గ్రామీణ వ్యవసాయ కార్మికులు వ్యవసాయంపై ఆధారపడి ఉపాధి కోల్పోయిదిక్కు తోచని స్థితిలో ఉన్నవారికి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి అని రోజుకు 600 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టి 'వారందరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పాల్వాయి పున్నయ్ 'తిరుమలగిరి మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ వివాహాలు వర్ధిల్లాలి

- గంటా నాగయ్య

**నూతనకల్, విశాలభారతి**: మండల కేంద్రంలోని గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో రెడ్డి గూడెం గ్రామానికి చెందిన బరిపటి అరుణ్ కుమార్, బండమిది చందుపట్ల గ్రామానికి చెందిన కోడి శ్రావ్యల ఆదర్శ వివాహాన్ని పెద్దింటి రంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వారి ఇరువురికి పూలదండలు మార్చి పెళ్లి చేశారు. ఈ పెళ్లికి వచ్చినటువంటి బంధుమిత్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అందరూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ బరపటి అరుణ్ కుమార్, కోడి శ్రావ్య లు గత సంవత్సరం నుండి ఒకరినొకరు అర్థం చేసుకొని, కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియజేశారు. శ్రావ్య కుటుంబంలోని తండ్రి వ్యతిరేకించడంతో మా పార్టీని ఆశ్రయించారని వీరికి కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి చేస్తున్నామని తెలిపారు. వీరిద్దరు కూడా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారే అయినా ఈ వ్యవస్థలో అనేక ధోరణులు కొనసాగుతున్న నేపథ్యంలో నిరాడబరంగా పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోవడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, పార్టీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి, చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి మల్లయ్య, పార్టీ నాయకులు గడ్డం శీను, ముప్పాని సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహణ

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం రామన్నపేట ఎసిడిపిఓ గారి ఆధ్వర్యంలో భేటీ జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి మహిళా సాధికారత కేంద్రం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు పిల్లలకు చీరలు ఫ్రాకులతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం రామన్నపేట ప్రాజెక్టు చౌటుప్పల్ సెక్టార్ అంగన్వాడి 4 6 7 8 10 సెంటర్లో జరిగింది. తదనంతరం పోషన్ పక్వాడలో భాగంగా గర్భిణులకు బాలింతలకు ఏఎంసీ చెక్ అప్స్ గురించి వ్యాధి నిరోధక టీకాల గురించి వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ మేడం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్నపేట ఏ సి డి పి ఓ సమీరా మీర్జాన్ చౌటుప్పల్ సూపర్వైజర్ శోభారాణి మహిళా సాధికారత కేంద్రం నుండి జనరల్ స్పెషలిస్ట్ భార్గవి స్పెషలిస్ట్ ఫైనాన్స్ లిటరసీ మనిషా మరియు అంగన్వాడీ టీచర్స్ గర్భిణులు బాలింతలు పాల్గొనడం జరిగింది.



## దొంగలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు

- మాకు తెలియకుండా పార్టీలోకి చేర్చుకోవద్దు
- గత 15 సంవత్సరాలుగా కష్టపడ్డ వాళ్ళం

**మరిపెడ, విశాలభారతి**: డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలం బావోజి గూడెం గ్రామపంచాయతీలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. మేమందరము గత 15 సంవత్సరాలుగా డాక్టర్ రామచంద్రనాయక్ ని నమ్ముకుని అధికార పార్టీ నాయకులతో ఎన్నో కేసులు పెట్టించుకుని ఎన్నో ఇబ్బందులు పడి తన కోసము పనిచేసిన వాళ్ళం. గతంలో మమ్ములను చూసి హేళన చేసిన వారు మా పార్టీ అధికారంలోకి రాగానే పూటకు పార్టీ మార్చే దొంగలు మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమవుతున్నారని తెలిసి, వాళ్లను మాకు తెలియకుండా డాక్టర్ రామచంద్రనాయక్ పార్టీలోకి చేర్చుకుంటే మేమందరము ముక్కుమూడిగా పార్టీ సభ్యత్వాలకు రాజీనామా చేసి పార్టీని విడాల్సి వస్తుందని హెచ్చరించారు.



## జాటోత్ టాను నాయక్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

- సేవలాల్ సేన జనగామ జిల్లా కమిటీ

**దేవరుప్పుల, విశాలభారతి:** సేవాలాల్ సేన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చి 20న దేవరప్పుల మండల కేంద్రంలోని ధర్మాపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ జాటోత్ టాను నాయక్ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు కునుసోతు భికు నాయక్ అధ్యక్షత వహించగా సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్, సేవలాల్ విద్యార్థి సేన జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఉన్నాడని, భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దోపిడీకి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమైందని ఈ పోరాటం దేశంలో కీలక ఘట్టం, ఆనాటి పోరాటం ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, ఉద్యమాల పురిటి గడ్డ రజాకార్ల భరతం పట్టిన మహత్తర చరిత జనగామ ప్రాంతానికి సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా సహాయ కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ సంతోష్ నాయక్, శ్రీను, రామచంద్రు, సోమన్న నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




# నీలం మధుకు అభిమాన నీరాజనం..

## ఘనంగా కాంగ్రెస్ నేత నీలం జన్మదినం






- పండుగలా పుట్టిన రోజు వేడుకలు
- జననేతకు వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షలు
- భారీగా తరలి వచ్చిన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు
- ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు, సేవా కార్యక్రమాలు
- 'ఎన్ఎంఆర్' యువసేన అధ్వర్యంలో రక్తదాన శిబిరాలు
- మీ అభిమానం మరువలేనిది
- యువనేత నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:**

ఆపద్బాంధవుడు, మనసున్న మారాజుగా పేరొందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. తమ అభిమాన నేత జన్మదినం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వేడుకలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, నీలం మధు అభిమానులు వేలాదిగా తరలి వచ్చి తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తన అభిమానులు చూపిన ప్రేమ వర్షంలో నీలం మధు ముదిరాజ్ తడిసి ముద్దాయ్యారు. పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు నీలం మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### మీ అభిమానం మరువలేనిది. . నీలం మధు ముదిరాజ్

తన జన్మదినాన్ని పురస్కరించుకొని తనను కలిసిన అభిమానులకు, వివిధ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి నీలం మధు ముదిరాజ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీరు తన పై చూపెడుతున్న ఆదరాభిమానాలు ప్రేమ, ఆప్యాయతలు జీవితంలో మర్చిపోలేనని, నన్ను నమ్మి నాతో అడుగు వేస్తున్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తన జన్మ దిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు, అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటానని అందరి సహకారంతో మున్ముందు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు. తన అభిమానులంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని17 పార్లమెంట్ స్థానాలు గెలుపొందే విధంగా కృషి చేయాలని నీలం మధు పిలుపునిచ్చారు.

ఉదయం నీలం మధు జన్మదిన సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మల్లికార్జున భ్రమరాంబ దేవాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేద పండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తన తల్లి తండ్రులు కీ.శే నీలం రాధమ్మనిర్మల్ సమాధుల వద్ద నివాళులు అర్పించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం వేదిక మీదకు చేరుకుని భారీగా తరలివచ్చిన అభిమానుల హర్షద్వానాల నడుమ నీలం మధు ముదిరాజ్ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, మెదక్, గజ్వేల్, సంగారెడ్డి, పటాన్ చెరు, నర్సాపూర్ నియోజకవర్గాలలో ఉన్న నీలం అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. నీలం మధు జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు, కర్దనూర్ గ్రామాలకు చెందిన ఇద్దరు వికలాంగులకు ఎన్ఎంఆర్ యువసేన తరపున నాలుగు చక్రాల ఎలక్ట్రికల్ స్కూటీ లను నీలం మధు చేతుల మీదుగా అందచేశారు. ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయ ప్రాంగణంతో పాటు పలు చోట్ల రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్త దానం చేశారు.






**సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం..**

నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా తన అభిమానులతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పాలనకు మద్దతుగా తాము తమ కుటుంబ సభ్యులతో పాటు ఒక్కొక్కరం ఐదు కుటుంబాలతో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయిస్తామని ప్రమాణం చేసి సంతకం చేశారు. పార్లమెంట్ ఎన్నికల వరకు అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తెలంగాణ లోని 17 లోక్ సభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని నీలం మధు అభిమానులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తెలిపారు.

## నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ జన్మదిన సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్ నీలం మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీలం మధు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ మరియు 15 సామాజిక వర్గాల కార్పోరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ముదిరాజ్ లు, మిగితా కులాల చిరకాల స్వప్నం నెరవేరిందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ముదిరాజులు మరియు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి 17 పార్లమెంటు సీట్లను గెలుపొందడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.






# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు

**డా.జయశ్రీకిరణ్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు సత్తా చాటుతూ పురోగతి చెందుతున్నారని కాకతీయ హాస్పిటల్స్ ఫౌండర్ ప్రెసిడెంట్ ,మరియు ఎండీ డా.జయశ్రీకిరణ్ అన్నారు. గురువారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ఆధ్వర్యంలో ఆడిటోరియంలో ప్రిన్సిపాల్ డి.శ్రీరాములు అధ్యక్షతన మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇంటి వివిధ రకాల పాత్రలకు న్యాయం చేకూరుస్తు ఇక వారి వారి వృత్తుల్లో సత్తాచాటుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ పి.అనిత,వైస్ ప్రిన్సిపాల్ ప్రో. జి.నరేష్ రెడ్డి,డీన్ ప్రో.వెంకటయ్య,ప్రో.సుధ, ప్రో.స్మితసాంబ్రాణి,ప్రో.రాజు,డా.సంధ్యారాణి,డా.అర్చన తో పాటుగా మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.



# టెక్నోస్మానియా 2024 పోసర్ట్ విడుదల

- విద్యార్థులే నిర్వహించనున్న పేస్ట్ విజయవంతం చేయాలి
- నాయకత్వ లక్షణాలకు గొప్ప వేదిక
- కన్వీనర్ ప్రో.ఎస్.శ్రీను నాయక్

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో ఏప్రిల్ 18, 19,20 మూడు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ2024 పోస్టర్స్ ను, వెబ్సైట్ , ట్రైలర్ ను కన్వీనర్ ఆచార్య ఎస్.శ్రీను కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు విడుదల చేశారు. చింత సాయిలు మాట్లాడుతూ. విద్యార్థులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కన్వీనర్ ఆచార్య ఎస్. శ్రీను నాయక్ మాట్లాడుతూ టెక్నోస్మానియ 2024 లో డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో కేటాలసిస్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఫుడ్ సినిర్జిసం, డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్స్టైల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో టెక్స్ క్రోమ, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో టెక్నో ఫార్మా, హోటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో టెక్నో హాస్పిటాలిటీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్ర్యమములో దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు తమ తమ విభాగాలలో పరిశోధన పత్రాలు సమర్పించవచ్చు అన్నారు. అంతరంగ్ లో భాగంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ప్రో. జె.హయవదన, డైరెక్టర్ ఎగ్జామ్ సెల్ ప్రో. వి.రమేష్ కుమార్, ఆచార్య జి.ప్రభాకర్ రెడ్డి,ప్రో. బి. రాజం , ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ ప్రో. డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య, డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివాసులు, డా. ఎస్. అనిత, డా. ఏ. పరశురాములు , స్టూడెంట్ కో ఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి. అఖిల, ముకేష్, జె. సాహిత్య, ఎం. సూరి దుర్గ, ఎం. అరవింద్ మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఉస్మానియా ఫౌండేషన్ భవన్ కు భూమి పూజ..

**సకల సౌకర్యాలతో భవన నిర్మాణం**

**సికింద్రాబాద్,విశాలభారతి :** ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలలో అద్భుతంగా రాణిస్తున్న పూర్వ విద్యార్థులు ఓయూ అభివృద్ధికి ఆలంబనగా నిలిచేందుకు తోడ్పడేలా ఉస్మానియా ఫౌండేషన్ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గురువారం ఓయూలో భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఓయూ వీసీ ప్రో.రవీందర్ మాట్లాడుతూ యూనివర్సిటీ సర్వతోముఖాభివృద్ధి చెందేందుకు లక్ష్యంతో ఫౌండేషన్ పనిచేయనుందని అన్నారు. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, విశ్వవిద్యాలయం మధ్య ఫౌండేషన్ వారధిగా నిలుస్తుందని చెప్పారు. విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించేందుకు తోడ్పడుతుందని వివరించారు.అట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రో. డి.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణ, ఉస్మానియా ఫౌండేషన్ డైరెక్టర్లు డాక్టర్ గన్నవరపు శ్రీనివాసరాజు, డాక్టర్ దేవరకొండ విజయ్ కుమార్, వారాల భాను ప్రకాశ్, ఆవుల భాస్కర్ రెడ్డి, ఓయూ సీఏబీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు.ఓయూ అభివృద్ధికి తమ సహకారం అందించేందుకు ఒక వేదిక ఉంటే బాగుంటుందని పూర్వ విద్యార్థులు చాలాకాలం నుంచి కోరుతున్నారని వీసీ రవీందర్ అన్నారు. ఎట్టకేలకు ఫౌండేషన్ కార్యరూపం దాల్చింటము హర్షణీయం అన్నారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలో సెక్షన్ 8 కింద ఉస్మానియా ఫౌండేషన్ రిజిస్టర్ అయిందని వీసీ నేతృత్వంలోని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ కార్యకలాపాలు నిర్వహిస్తుందన్నారు. పూర్వ విద్యార్థుల్ని భాగస్వాములు చేస్తూ యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు సమకూర్చనుంది. ఈ నిధులతో మౌలిక సదుపాయాలు, మానవ వనరుల కల్పనకు తోడ్పడనునట్టు చెప్పారు. ప్రస్తుత విద్యార్థులకు ఎప్పటికప్పుడు నైపుణ్య శిక్షణ అందిస్తూ దిశా నిర్దేశం చేయనుట్లు ఉస్మానియా ఫౌండేషన్ భవన్ అద్భుతమైన కల్చరల్ సెంటర్ గా కూడా నిలవనుంది. విశ్వవిద్యాలయం విలువలు, ఆశయాలు సాధించేందుకు తోడ్పడనున్నది అని ధీమా వ్యక్తం చేశారు.

**సకల సౌకర్యాలతో భవన నిర్మాణం**

ఉస్మానియా ఫౌండేషన్ భవనం 1.6 ఎకరాల్లో నిర్మించనున్నారు. ఫౌండేషన్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పించనున్నారు. రెండు అంతస్తుల ఆర్.సి.సి భవనంలో ప్రధాన ఫౌండేషన్ బ్లాక్, గెస్ట్ రూమ్స్ బ్లాక్ ఉంటాయి. 9821.24 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించనున్న భవనం కోసం... రూ.10.16 కోట్ల బడ్జెట్ వెచ్చించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అభ్యున్నతి కోసం ఫౌండేషన్ కీలక పాత్ర పోషించనుంది.



# ప్రజలందరూ సుఖక్షేమాలతో ఉండాలి

**శంకర్‌పల్లి, విశాలభారతి:** నవాబుపేట మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామంలో బుధవారం ఈదమ్మ తల్లి దేవాలయ సప్తమ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖాక్షేమాలతో ఉండాలని ఈదమ్మ తల్లి దీవెనలతో అందరు చల్లగా బ్రతకాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఫయుం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



# శాంతియుతంగా రంజాన్ ,హోలీ పండుగలు జరుపుకోవాలి

**విశాల భారతి,కీసర :** శాంతియుతంగా రంజాన్ ,హోలీ పండుగలు జరుపుకోవాలని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. గురువారం కీసర పోలీసు స్టేషన్ లో స్థానిక నాయకులు,యువతతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం అలాగే హోలీ పండుగ రానున్న నేపథ్యంలో మనం అందరం వారి వారి పద్దతిలో పండుగలు జరుపుకుంటారు. మన దేశంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని చాలా మంచిగా ఒక్కరికీ ఒక్కరు పిలుచుకుంటూ ఎవరి పండుగలు వారి వారి పద్ధతిలో జరుపుకొని శాంతి భద్రతలకు ఆటంకం చేయొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ ఐ రాజశేఖర్ గౌడ్,ఎస్ ఐ లు మధు,వెంకటేష్,వివిధ పార్టీల నాయకులు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎంకు ధన్యవాదాలు

- రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం
- మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్ రెడ్డి

**శంకర్ పల్లి, విశాలభారతి:** ఆర్థిక, సామాజిక పరిస్థితుల మార్పే ధ్యేయంగా,గత ఎన్నికల హామీలో భాగంగా, అన్ని కుల సంఘాల కార్పొరేషన్లు, ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం, కులాలవారీగా 16 కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిన సందర్భంగా, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ పల్లి పట్టణంలోని రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డిది, మాట ఇస్తే మడమతిప్పని, నైజమని అన్నారు. రాష్ట్రంలో అన్ని కులాలలో ఉన్నటు వంటి నిరుపేదలను గుర్తించి, ప్రతి ఒక్కరి ఆర్థిక స్థితి గతులు, మార్చి ప్రజలను, ఆర్థికంగా బలవంతులను చేయుట కొరకు, తీసుకున్న నిర్ణయం ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శంకర్ పల్లి కౌన్సిలర్ ప్రకాష్ గుప్తా, శ్రీకాంత్, కాశెట్టి మోహన్, ప్రవీణ్, నరేష్, మల్లేష్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాలకులం కాదు మేము సేవకులం

- సంక్షేమ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం
- ఆలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల,విశాలభారతి:** పాలించే పాలకులం కాదు మేము ప్రజలకు సేవ చేసే సేవకులమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ని, డైరెక్టర్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజల కృషి చేసి నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకి మేలు జరిగే విధంగా ఒక నిర్దేశిత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని అన్నారు.మెగా డీఎస్సీ వేసాము, 2లక్షల ఉద్యోగ నోటిఫికేషన్ వేయడానికి కసరత్తు జరుగుతుందని తెలిపారు.ఎన్నికల్లో పనిచేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. దేవాదాయ శాఖ నిధులతో కనకదుర్గ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. నూతన పాలకవర్గం దేవాలయ అభివృద్ధి కోసం కృషి చేస్తూ ఆలయ ఔన్యత్వాన్ని కాపాడాలని కోరారు. అంతకుముందు దేవాదాయ శాఖ జిల్లా పరిశీలకురాలు వెంకటలక్ష్మి ఆలయ చైర్మన్ మరియు డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, జడల చినమల్లయ్య, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రేముడాల లింగస్వామి,బెల్లి సత్తయ్య, నార్మల్ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ భీష్మారెడ్డి, చిట్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్,నాయకులు నర్రా మోహన్ రెడ్డి, ఆవుల యాదయ్య, ఎద్దుల పూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, యేళ్ళ మల్లేష్, జిట్ట చంద్రకాంత్, బట్టు ఐలేష్, బొబ్బలి రాంరెడ్డి, సిలివేరు శేఖర్, కొసనం అశోక్,మల్లెబోయిన మల్లేష్, రెముడాల మధు, సల్ల రాజు, కళ్లెం నరసింహ,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలు

- ఫుట్ పాత్ ఆక్రమణలతో ప్రమాదాలకు గురవుతున్న పాదచారులు
- చోద్యం చూస్తున్న మున్సిపాలిటీ అధికారులు



**మణుగూరు, విశాలభారతి :** పినపాక నియోజకవర్గంలోని ప్రధానంగా మణుగూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారులు ఫుట్పాతులను చిన్న వ్యాపారం నుంచి పెద్ద వ్యాపారి వరకు ఎవరికి వారు ఇష్టరాజంగా ఆక్రమించేస్తున్నారు. దుకాణాల ఎదుట రోడ్డుకు ఇరువైపులా వాహనాలను నిలుపుదల చేస్తున్నారు దీంతో పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది. అయినప్పటికీ మణుగూరు మున్సిపాలిటీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మణుగూరు పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య పెరిగిపోవడానికి కారణం అవుతుంది. పట్టణంలో ని పాతులను ఆక్రమించుకొని అదేగా వ్యాపారాలు చేసుకుంటున్నారు వీరి వ్యాపారాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారు మణుగూరులో నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారులు ఫుట్పాతులను వ్యాపారులు ఆక్రమించేశారు. సొంత స్థలంగా భావిస్తూ పాదచారులు నడవడానికి వీలు లేకుండా సామాగ్రి పెట్టుకొని దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా తయారైంది, రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదు. దుకాణాల ఎదుట ఉన్న ప్రాంతం సగానికి పైగా ఆక్రమణకు గురవడంతో రహదారులు ఇరుకుగా మారిపోయాయి.



# రోడ్లను ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం ,విశాలభారతి:** మండలంలోని ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పలు రోడ్లు శంకుస్థాపన చేసిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అదే విధంగా పోడు భూముల సమస్యలు, మంచి నీటి సమస్యల గురించి తెలుసుకొని సంబంధిత అధికారులని వివరాలు అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేదల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

**కురవి, విశాలభారతి:** పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు, ఉపాధి సాధన కోసం నిజాయితీగా పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులు మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి అన్నారు. కురవి శివారులో సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసుల కాలనీలో ఎర్రజెండా ఎగురవేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు దక్కలేదని, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వేసిన గుడిసెలకు నూతన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబించే విధానాల వలన నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, నిరుద్యోగిత 24% అయిందని, వికసిత భారత్ పేరుతో దేశంలో పేద, మధ్య తరగతి వారిపై పన్నులు మోపి కార్పొరేట్లకు సంపద దోచిపెడుతున్నారని, ప్రపంచ కుబేరులలో భారత్ కుబేరుల సంఖ్య పెరిగిపోతుందని, దేశంలో పేదరికం అంతకంతకు పెరుగుతుందని, మత విద్వేష రాజకీయాలతో పాలన సాగిస్తూ ప్రజలను మాయ చేస్తున్న మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా రావచ్చు.
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం



**విశాలభారతి,మేడ్చల్ కలెక్టరేట్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,స్టాటిక్ సర్వే లెన్స్,విడియో,వీవింగ్ సర్వే లెన్స్,ఎం సి సి బృందాలతో డి సి ఓ రాజేందర్ రెడ్డి,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కేశు రామ్,డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్ తిరుమలేష్,ఈ డిస్టిక్ మేనేజర్ భాను ప్రకాష్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు. అధికారులు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్వే లెన్స్, టీంల బాధ్యతలను తెలియజేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరికి సమానంగా వర్తిస్తుందని సూచించారు. జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు 24/7 పర్యవేక్షణలో ఉంటారని తెలిపారు.అక్రమంగా డబ్బు, మద్యం సరఫరా,ప్రలోభాలు, బహుమతులు ఇవ్వడం లాంటి వాటిని పకడ్బందీగా నియంత్రించాలని ఆదేశించారు. ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుల తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు.ఏవైనా అనుమానాలు ఇబ్బందులు తెలియని విషయాలు ఉంటే సంబంధిత ఉన్నత అధికారులను అడిగి తెలుసుకోవాల్సిందిగా తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా సమస్యాత్మక ప్రదేశాలలో ప్రత్యేకమైన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సకాలంలో చేరుకోలేని పక్షంలో కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించి ప్రతిరోజు నివేదికలు పంపే విధంగా ఎం సి సి నోడల్ అధికారి,అభ్యర్థులు ఖరారు అయిన తర్వాత ఖర్చులకు సంబంధించిన వివరాలు రిపోర్టులను ఎక్స్పెండిచర్ నోడల్ అధికారి, రాజకీయ ప్రకటనలకు సంబంధించిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ సోషల్ మీడియా ద్వారా నిర్వర్తించే విధులు సంబంధిత అధికారులు గమనించాలన్నారు. సి విజిల్ యాప్ ఈ ఎస్ఎంఎస్ యాప్ లను ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే సి విజిల్ యాప్, ESMS యాప్ ల ద్వారా ఫిర్యాదు చేసే విధంగా ఎన్నికల కమిషన్ యాప్ రూపొందించిందని తెలిపారు.సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణిత సమయంలో పరిష్కరించే సమయంలో ఆధారాలు సేకరించాలన్నారు.సీజ్ చేసిన డబ్బులు వస్తువులను ESMS యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలి అన్నారు. సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాలలో కంప్లైంట్ ను చేదించి సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు.

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటినుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి విధులు ఏర్పాట్లు తదితర విషయాలపై జిల్లా ట్రైనర్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీం అధికారులు,వ్యయ పరిశీలకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ ఆదర్శ నియోజక వర్గం

- అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక హుజూర్ నగర్ సీత రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ పట్టణ గృహ నిర్మాణ పథకం పునరుద్ధరణ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలసి చేపట్టారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ప్రజల అభీష్టనాలా మేరకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేనంత అభివృద్ధి చేసిందని ఆ గొప్పతనం మంత్రి ఉత్తమ్ కుమార్ కే దక్కుతుందని అన్నారు. ఈ రెండు నియోజక వర్గాలలో చేసిన అభివృద్ధిని ఈ ప్రాంత ప్రజలు ఎన్నడికి మరువరని అన్నారు. తుది దశలో ఉన్న ఈ కాలనీ ఆరునెలల్లో పూర్తి చేసి నిరుపేదలకు అందించడం జరుగుతుందని రాష్ట్రంలో ఆదర్శ నియోజక వర్గం గా అందించనున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, యస్.పి. రాహుల్ హెగ్డే, హౌసింగ్ యస్.సి రవీంద్ర రావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# జాతరకు హాజరైన ఎమ్మెల్యే పాయం

- సాంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికిన పూజారులు

**పినపాక, విశాలభారతి :** ఆదివాసీల సాంస్కృతి సంప్రదాయాలు భిన్నమైనవని, ఇవి సాంస్కృతిక చిహ్నాలుగా నేటికీ వెలుగొందుతున్నాయని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని అమరారం గ్రామంలో మూడు రోజులపాటు జరగనున్న నాగులమ్మ జాతరకు ముఖ్యఅతిథిగా హాజరై గిరిజన సంప్రదాయ రీతిలో ఘన స్వాగతం పలికారు. ఆలయ దేవర బాలలు విశేష పూజలు నిర్వహించి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలోనే భిన్నమైన సాంస్కృతి సంప్రదాయాలతో ఆదివాసీలు తమ జీవన విధానం కొనసాగుతుందని, వాటికి కొనసాగింపుగా , గిరిజన జాతరలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



# విద్యా సామగ్రి పంపిణీ

- వందకు వంద రిజల్ట్ సాదించాలి.
- ప్రభుత్వ పాఠశాలన్నీ ప్రవేట్ పాఠశాలకు ఆదర్శం కావాలి

**బయ్యారం విశాలభారతి:** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలైలన బయ్యారం, వెంకట్రాంపురం, ఉప్పలపాడు హైస్కూలల్లో ఈ రోజు బయ్యారం మిత్ర బృందం ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల మాట్లాడుతూ బయ్యారం మిత్ర బృందం టీమ్ వారు గత నాలుగు సంవత్సరాలుగా బయ్యారం మండలానికి కరోనా బాధితులకు రైస్ పంపిణీ చేయడం, వరద బాధితులకు, అగ్ని ప్రమాద బాధితులకు, నిరుపేద కుటుంబలకు ఆర్థిక సహాయం అందించడం లాంటి సేవ కార్యక్రమాలు అన్నో చేస్తున్న మీకు ఉపాధ్యాయుల తరపున అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిణి విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పరీక్షలు రాసి 10/10 మార్కులు, వంద శాతం రిజల్ట్ సాధించి మీ పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు, పేరు ప్రాఖ్యతలు తెచ్చుకోవాలని అలాగే మీరు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్,ఎచ్చు రమేష్, మందుల గణేష్, పోతురాజు రాజశేఖర్, రాసాల నరేష్, కొమిరె జనార్ధన్, కేదాస్ గిరిబాబు, బానోత్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**నకిరేకల్, విశాలభారతి:** విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను విని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అన్నారు. చిట్యాల మండలం లోని ఉరుమడ్ల గ్రామం జడ్పీ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు పరిక్షకు కావలసిన ప్యాడ్లు ,పెన్నులు ఇతర సామాగ్రిని పంపీణీ చేశారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ప్రాథమిక,ఉన్నత పాఠశాల స్థాయిలో విజ్ఞానాన్ని పెంపోందించుకోని అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులు చదువుకున్నప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం.స్వామి, ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీనివాస్, రాంమూర్తి, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# చెత్త బుట్టల పంపిణీ చేసిన చైర్మన్

**చిట్యాల, విశాలభారతి:** మున్సిపాలిటీలోని ప్రతి వార్డుని అభివృద్ధి చేసి ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా నని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రం 1వ వార్డు శివనేనిగూడెంలో స్వచ్ఛ సర్వేక్షన్ లో బాగంగా తడి పొడి చెత్తబుట్టలను మున్సిపల్ చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెత్తను తడి పొడి చెత్తబుట్టలో వేరువేరుగా వేసి స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రజలందరూ సహకరించాలని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఈ వార్డుని మరింత అభివృద్ధి చేస్తానని వార్డులో ఉన్న ప్రతి ఒక్క సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డంపింగ్ యార్డు వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని, అలాగే వార్డులో కోతుల బెడద ఎక్కువగా ఉందని వార్డు ప్రజలు కోరగా సమస్యలని పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, నాయకులు యేల్ల మల్లేష్, సిలివెరు శేఖర్,నూతి సైదులు, దేవనక పెద్దులు తదితరులు పాల్గొన్నారు.



# గౌరవెల్లి ద్వారా నీళ్లు ఇవ్వటమే లక్ష్యం

- నీటి ఎద్దడి నివారణకు చర్యలు
- 25 కోట్ల మంది ఉచితంగా ప్రయాణం
- రూ.5.93 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్


**భీమదేవరపల్లి,విశాలభారతి:**గౌరవెల్లి రిజర్వాయర్ కాలువ పనులను వెంటనే పూర్తి చేయించి, రైతుల పొలాలకు నీళ్లందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లోని పలు గ్రామాల్లో వివిధ పనుల నిర్వహణ పనులకు గురువారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ తో కలిసి రూ.5.93 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, మెషిన్ భగీరథ ఓపెన్ జిమ్ వంటగది నిర్మాణం, అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.ముందుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ప్రతిపక్ష పార్టీలకు సూచించారు.ఎన్నికలకు ముందే రాజకీయాలనీ, ఎన్నికల తరువాత రాజకీయాలు లేవని అంతా కలిసి ఉంటారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం అంటే పొన్నం ప్రభాకర్ అని మీ ఎమ్మెల్యేగా గౌరవాన్ని తీసుకొస్తానని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వచనంతో ఎమ్మెల్యే అయి మంత్రి అయ్యానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు చేసిన బీసీ డిక్లరేషన్ కు అనుగుణంగా 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పదేళ్లుగా రేషన్ కార్డులు లేక పడ్డ ఇబ్బందులను తొలగించేందుకే త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంలో 25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని రాష్ట్రంలో కొత్తగా వెయ్యి బస్సులను కొనుగోలు చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హన్మకొండ జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డిఓ వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ మల్లేష్, నరేందర్, శంకరయ్య, ఆర్ అండ్ బి ఈఈ రాజం, ఎంపీపీ అనిత రమేష్, జడ్పిటిసి వంగరవి, పిఆర్డిఇ సాంబశివ రెడ్డి, ఆర్ అండ్ డిఈ సురేష్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం, ఎంపీటీసీ రమాదేవి, బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, యాటపోతుల రాజమని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, చంద్రశేఖర్ గుప్తా, చిట్టంపల్లి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవి, అశోక్ ముఖర్జీ, సరోజన, చిదురాల స్వరూప, సిక బాబు, మహేష్, యువజన నాయకులు పోగుల శ్రీకాంత్, జక్కుల అనిల్, శిఖ సురేష్,సిక క్రాంతి, చిట్కురి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చి 15న 'రవికుల రఘురామ'

పాజిటివ్ వైబ్ ప్రొడక్షన్ బ్యానర్ తెరకెక్కుతున్న లవ్ అండ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రం 'రవికుల రఘురామ'. సినిమా నిర్మాణం పట్ల ఎంతో నిబద్ధత ఉన్న శ్రీధర్ వర్మ సాగి నిర్మాణంలో.. ట్యాలెంటెడ్ డైరెక్టర్ చంద్రశేఖర్ కానూరి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది.యువ హీరో గౌతమ్ సాగి, అందాల భామ దీప్శిక జంటగా నటిస్తున్నారు. మంచి వినోదాన్ని అందించే చిత్రం కావాలని నిర్మాత, దర్శకుడు ఎంతో కష్టపడుతున్నారు. డైరెక్టర్ చంద్రశేఖర్ తన సృజనాత్మకత మొత్తం జోడించి ఈ కథకి ప్రాణం పోస్తున్నారు. అలాగే హీరో హీరోయిన్లు కూడా మంచి పెర్ఫామెన్స్ అందించారు.వీరందరితో పాటు ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా పనిచేస్తున్న సుకుమార్ పమ్మి అద్భుతమైన పాటలు అందించారు. తన సంగీతాన్ని ఈ చిత్రానికి ఒక సోల్ గా మార్చేస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన 'చందమామే' అనే బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ అలాగే "ప్రాణాలే" రెండు పాటలు బాగా పాపులర్ అయ్యాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి విడుదల చేశారు.

# వెబ్ సిరీస్ ఇన్స్పెక్టర్ రిషి



హీరో, విలన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్...ఇలా పాత్ర ఏదైనా నటుడిగా మెప్పిస్తుంటారు నవీన్ చంద్ర. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లోనూ ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. తెలుగులో మంచి గుర్తింపు అందుకున్న నవీన్ చంద్ర..ఇటీవల జిగర్తాండ డబుల్ ఎక్స్ ఎల్ సినిమాతో తమిళ ప్రేక్షకులకూ బాగా దగ్గరయ్యారు. దీంతో నేరుగా ఆయన లీడ్ రోల్ లో కోలీవుడ్ లో సినిమాలు, వెబ్ సిరీస్ లు రూపొందుతున్నాయి. ఈ క్రమంలో వస్తున్న ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ ఇన్స్పెక్టర్ రిషి. అమోజాన్ తమిళ్ ఒరిజినల్స్ గా ఈ సిరీస్ ఈ నెల 29వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రాబోతోంది. హారర్ క్రైమ్ కథతో ఇన్ స్పెక్టర్ రిషి వెబ్ సిరీస్ ను రూపొందించారు డైరెక్టర్ నందిని జె.ఎస్. మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్ దేవ్ లాహిరి నిర్మించారు. ఎలాంటి క్లూ లేకుండా జరుగుతున్న హత్యలను ఇన్వెస్టిగేట్ చేసే పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నవీన్ చంద్ర ఈ వెబ్ సిరీస్ లో టైటిల్ రోల్ పోషిస్తున్నారు. అంతు చిక్కని ఈ హత్యల వెనుక ఎవరున్నారు అనేది సస్పెన్స్, హారర్ అంశాలతో ఆసక్తికరంగా ఇన్స్పెక్టర్ రిషిలో తెరకెక్కించారు. ఈ వెబ్ సిరీస్ లో సునైన, కన్నా రవి, మాలిని జీవరత్నం, శ్రీకాంత్ దయాల్, కుమార్ వేల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'కళింగరాజు' ఫస్ట్ లుక్



నాటకం సినిమాతో హీరోగా ఆశిష్ గాంధీ, దర్శకుడిగా కళ్యాణ్ జీ గోగణకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. మళ్లీ ఈ ఇద్దరూ కలిసి ఓ ప్రాజెక్ట్‌ను చేయడం విశేషం. ఆశిష్ గాంధీ, కళ్యాణ్ జీ గోగణ కాంబోలో రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్స్, శ్రీ స్పెక్ట్రమ్ స్టూడియోస్, సుందరకాండ మోషన్ పిక్చర్స్, కళ్యాణ్ జీ కంటెంట్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి 'కళింగరాజు' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. టైటిల్‌తో పాటుగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. కళ్యాణ్‌జీ గోగణ, ఆశిష్ గాంధీ కాంబోలో వస్తున్న 'కళింగరాజు' చిత్రాన్ని రిజ్వాన్, శ్రీ సాయి దీప్ చాట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కళింగరాజు' మూవీకి సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్‌ను బుధవారం నాడు లాంచ్ చేశారు. ఈ మేరకు రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో ఊరి వాతావరణం కనిపిస్తోంది. ఇక ఆశిష్ గాంధీ కుర్చీ మీద కూర్చున్న తీరు, రక్తంతో తడిచిన ఆ కత్తి, రక్తపు మరకలతో కూడిన ఆ పాల క్యాన్ ఇదంతా చూస్తుంటే సినిమా అంతా రా అండ్ రస్టిక్‌గా ఉండేలా కనిపిస్తోంది. ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు. 90s వెబ్ సిరీస్‌తో సురేష్ బొబ్బిలి ఈ మధ్య ఎంతగా ట్రెండ్ అయ్యారో అందరికీ తెలిసిందే.

# శర్మ & అంబానీ OTT విడుదలకు సిద్ధం



"శర్మ & అంబానీ" అనే ఒక ఆసక్తికరమైన ప్రాజెక్ట్ టాలీవుడ్ జానర్స్ లో ఒక స్పెషల్ ఎంట్రీ ఇవ్వబోతోంది. క్రైమ్, కామెడీతో పాటు థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. కార్తిక్ సాయి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో భరత్ తిప్పిరెడ్డి (happy days contest winner) హీరోగా నూతన పరిచయం అవుతున్నారు. ధన్య బాలకృష్ణ సహా నటిగా, కేశవ కర్రీ ప్రధాన పాత్రలలో నటించారు. ఈ సినిమాలోని కొన్ని స్టిల్స్ సేకరణ ద్వారా ప్రేక్షకులకు విభిన్న పాత్రలు, హాస్యం అలాగే సస్పెన్స్ కలిగించే ఘట్టాలు, సినిమా కథనం వెనుక ఉన్న ఆసక్తికర ప్లాట్ లైన్ కి ఒక ప్రివ్యూ లా కనిపిస్తోంది. OTT వేదికాగా విడుదలకు సిద్ధమవుతున్న "శర్మ & అంబానీ" సినిమా ఒక మంచి గుర్తింపు తెచ్చుకోగల సినిమాగా ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే చిత్రంగా వచ్చేందుకు సిద్ధమవుతోంది. దాని కథనంలో ఉత్కంఠ, జానర్ల మిశ్రమంతో ప్రేక్షకులను ఎంగేజ్ చేసేలా మేకర్స్ సిద్ధం చేశారు.

# 18 ఓటీటీ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్రం నిషేధం





అసభ్యకరమైన, అశ్లీల కంటెంట్ ను ప్రోత్సహిస్తున్న 18 ఓటీటీ ప్లాట్ ఫామ్స్, 19 వెబ్‌సైట్లపై కేంద్ర ప్రభుత్వ వేటువేసింది. నిషేధం విధిస్తున్నట్టుగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. వీటితో పాటు మరో 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను కూడా బ్లాక్ చేస్తున్నట్టు వివరించింది. ఆయా ప్లాట్ ఫామ్స్ అసభ్యకరమైన కంటెంట్ తో పాటు కొన్ని సందర్భాల్లో పోర్నోగ్రఫీ కంటెంట్ ను కూడా పబ్లిష్ చేస్తున్నాయని పేర్కొంది. ఆయా ఓటీటీ ప్లాట్ ఫామ్స్, వెబ్‌సైట్‌లపై పోస్ట్ చేస్తున్న కంటెంట్ అసభ్యకరంగా, అశ్లీలంగా, స్త్రీలను అవమానపరిచే విధంగా ఉందని గుర్తించామని వెల్లడించింది. ఉపాధ్యాయులువిద్యార్థుల మధ్య, కుటుంబ సభ్యుల మధ్య అసభ్యకర సంబంధాలను చూపించే కంటెంట్‌ను చిత్రీకరిస్తున్నారని, బూతులు ఎక్కువగా ఉన్నాయని గుర్తించినట్టు కేంద్రం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పలు మంత్రిత్వశాఖలు, విభాగాలు, మీడియా, వినోదరంగం, మహిళలుపిల్లల హక్కులకు సంబంధించిన నిపుణులతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామని సమాచార మంత్రిత్వశాఖ వివరించింది. సమాచార సాంకేతిక చట్టం 2000లోని నిబంధనల కింద నిషేధం విధించినట్టు తెలిపింది.

**నిషేధం వేటు పడిన ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ ఇవే..**

డ్రీమ్స్ ఫిల్మ్స్, వూవీ, యస్మా, అన్‌కట్ అడ్డా, ట్రై ఫ్లిక్స్, ఎక్స్ ప్రైమ్, నియోన్ ఎక్స్ వీఐపీ, బెషరమ్స్, హంటర్స్, రాబిట్, ఎక్స్‌ట్రామూడ్, నూఫ్లిక్స్, మూడ్ ఎక్స్, మోజ్‌ఫ్లిక్స్, హాట్ షాట్స్ వీఐపీ, ఫుగి, చికూఫ్లిక్స్, ప్రైమ్ ప్లే నిషేధం పడిన ఓటీటీ ప్లాట్ ఫామ్స్ జాబితాలో ఉన్నాయి.

# 'అనన్య' అద్భుత విజయం సాధించాలని అభిలాష



జయరామన్, చందన, తోషి అలహరి, ప్రజ్ఞ గౌతమ్, అరవింద్, సుమన్ ముఖ్య తారాగణంగా ప్రసాద్ రాజు బొమ్మిడి దర్శకత్వంలో... శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమా నాగ శివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం "అనన్య". హర్రర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథాచిత్రంగా రూపొందిన ఈ చిత్రం సెన్సార్ తో సహా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఈనెల 22న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో "అనన్య" ప్రి రిలీజ్ వేడుకను హైద్రాబాద్ ఫిల్మ్ ఛాంబర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్, యువ కథానాయకుడు సందీప్ మాధవ్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, ప్రముఖ దర్శక నిర్మాత సాయి వెంకట్, విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి, శ్రీనివాస్ బోగిరెడ్డి, యువ దర్శకుడు అఫ్జల్ తోపాటు యూనిట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "అనన్య" అద్భుత విజయం సాధించాలని ఈ సందర్భంగా అతిధులు అభిలషించారు. ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకున్న "అనన్య" అన్ని వర్గాల ప్రేక్షకులను కచ్చితంగా అలరించి తమ "శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్"కు శుభారంభాన్నిస్తుందని నిర్మాత జంధ్యాల ఉమా నాగ శివ గంగాధర శర్మ పేర్కొన్నారు.



# అందానికి కొత్త చిరునామా..!

ఇష్టం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రియా శరణ్ దాదాపు 22 ఏళ్ల నుంచి తెలుగుతో పాటుగా సౌత్ అన్ని భాషల్లోనే కాదు బాలీవుడ్ లో కూడా తన సత్తా చాటుతూ వచ్చింది. అన్ని భాషల్లో స్టార్ హీరోలందరితో కలిసి నటించిన శ్రియా శరణ్ అన్నిచోట్ల స్టార్ స్టేటస్ అందుకుంది. కెరీర్ లో టాప్ ప్లేస్ కి వెళ్లిన అమ్మడు తన మార్క్ నటనతో ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చింది. కెరీర్ లో అవకాశాలు సన్నగిల్లాయి అనుకున్న టైం లో స్పెషల్ సాంగ్స్, క్యామియో రోల్స్ కూడా చేస్తూ వచ్చింది ఈ అమ్మడు. 2018 లో ఆండ్రీ కొస్చీవ్ ని పెళ్లాడిన శ్రియ శరణ్ పెళ్లి తర్వాత సినిమాల వేగం తగ్గించినా సోషల్ మీడియాలో దూసుకెళ్తుంది. హస్బెండ్ తో పబ్లిక్ లిప్ లాక్, ఘాటు ఫోజులతో సోషల్ మీడియా ఫాలోవర్స్ ని అలరిస్తున్న శ్రియ శరణ్ రోజు రోజుకి ఆ డోస్ పెంచుతూ వచ్చింది. పెళ్లై ఒక పాపకి తల్లైనా కూడా శ్రియ గ్లామర్ షో విషయంలో ఎక్కడ తగ్గట్లేదు. గ్లామర్ ఫీల్డ్ లో తమని తాము ఎప్పటికప్పుడు అందంగా ఎక్స్ పోజ్ చేసుకోవాలన్న రూల్ ని పర్ఫెక్ట్ గా ఫాలో అవుతుంది శ్రియా శరణ్. అందుకే కొత్త హీరోయిన్స్ చేసే ఫోటో షూట్స్ కన్నా శ్రియ శరణ్ ఫోటో షూట్స్ కి స్పెషల్ క్రేజ్ ఏర్పడుతుంది. లేటెస్ట్ గా మరోసారి శ్రియ తన ఫోటో షూట్స్ తో మెస్మరైజ్ చేస్తుంది. శారీ లుక్ లో ఎక్కడ కవర్ చేయాలి ఎక్కడ ఓపెన్ చేయాలి అనేది పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసి ఫోటో షూట్స్ షేర్ చేసింది శ్రియ శరణ్. అందానికి సరికొత్త చిరునామాగా శ్రియ చేసిన ఈ ఫోటో షూట్ ఆడియన్స్ ని డిస్టర్బ్ చేస్తున్నాయని చెప్పొచ్చు. శారీలో కూడా ఇలా క్రేజీ హా**ట్ అప్పీల్ చేయొచ్చని శ్రియని చూసే నేర్చుకోవాలి. ఇక అమ్మడి సినిమాల విషయానికి వస్తే లాస్ట్ ఇయర్ కన్నడలో కబ్జా సినిమా చేసిన శ్రియ హిందీ తెలుగు బైలింగ్వెల్ మూవీగా మ్యూజిక్ స్కూల్ సినిమా చేసింది. హిందీ టీవీ సీరీస్ షో టైం లో కూడా నటించింది శ్రియ శరణ్. ఈ రేంజ్ ఫోటో షూట్స్ తో అలరిస్తున్న అమ్మడికి మళ్లీ లీడ్ రోల్ ఛాన్స్ వచ్చినా వచ్చేస్తాయని చెప్పొచ్చు. ఏది ఏమైనా పెళ్లై ఒక బేబీ ఉన్నా కూడా శ్రియ గ్లామర్ మెయింటెనెన్స్ మాత్రం నెక్స్ట్ లెవెల్ అని చెప్పొచ్చు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.